వార్తా పత్రికలు,
అధిక సంఖ్యలో పుస్తకముల ముద్రణ కోసం సంప్రదించండి.
9393949345.
విశాఖ సమాచారమ్ ప్రెస్
మల్టీకలర్ వెబ్ ఆఫ్‌సెట్ ప్రింటర్స్

VISAKHA SAMACHARAM TELUGU DAILY: VISAKHAPATNAM
Postal License No. VSP / 96/ 2021 - 23
visit: www.visakhasamacharam.com

# విశాఖ సమాచారమ్

RNI No.52722/90 సంపుటి : 33 సంచిక : 69 విశాఖపట్నం, 20 డిసెంబరు 2022 మంగళవారం E-mail : vspnews@gmail.com, పేజీలు : 8 వెల : రూ.2.00

వైజాగ్ మీడియా ట్రైనింగ్ సెంటర్
ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియాలో రిపోర్టింగ్- డిటిపి- ప్రింటింగ్- వీడియో ఫిల్మింగ్- సబ్ ఎడిటింగ్- మార్కెటింగ్- అడ్వర్టైజింగ్‌లలో ఉచిత శిక్షణ కొరకు సంప్రదించండి.
9393949345

## ఏపీలో మండల కోఆర్డినేటర్ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్




ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పంచాయితీ రాజ్ శాఖలో పలు ఉద్యోగాల భర్తీకి తాజాగా నోటిఫికేషన్ జారీ చేసింది. ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాలో మండల కో ఆర్డినేటర్ పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానిస్తోంది. అవుట్ సోర్సింగ్ విధానంలో ఈ పోస్టులను భర్తీ చేయనున్నట్లు తెలిపింది. ఎంపికైన అభ్యర్థులు మండల కేంద్రాల్లోని కార్యాలయాల్లో పనిచేయాల్సి ఉంటుందని వివరించింది. దరఖాస్తులకు ఈ నెల 20(మంగళవారం) చివరి తేదీగా ప్రకటనలో పేర్కొంది.

**ఖాళీల వివరాలు..**

జిల్లా వ్యాప్తంగా 22 మండల కోఆర్డినేటర్ పోస్టులు భర్తీ చేయనున్నారు. ఈ పోస్టులకు దరఖాస్తు చేసుకోవాలనుకునే అభ్యర్థులు బీఎస్సీ(కంప్యూటర్స్)/ బీసీఏ/ ఎంసీఏ/ బీటెక్(సీఎస్ఈ/ ఈసీఈ/ ఈఈఈ) ఉత్తీర్ణత సాధించి ఉండాలి. రాతపరీక్ష, (మిగతా 2లో)

## నార్కొటిక్స్ రహిత రాష్ట్రంగా ఏపీ

**తాడేపల్లి :** రాష్ట్రంలో ఎక్సైజ్, స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో (ఎస్ఈబీ) పనితీరు పైన సోమవారం తాడేపల్లిలోని క్యాంప్ కార్యాలయంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సమీక్ష నిర్వహించారు. నార్కొటిక్స్ రహిత రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ మారాలని ఈ సమావేశంలో ఆయన ఆకాంక్షించారు. ఎక్కడా మాదక ద్రవ్యాలు వినియోగం ఉండొద్దు.. ఆ లక్ష్యంతోనే పని చేయాలంటూ



పోలీస్, ఎక్సైజ్ శాఖలు కలిసి పని చేయాలంటూ ఆయన సూచించారు. ఈ సందర్భంగా సంబంధిత శాఖల నుంచి వివరాలు అడిగి తెలుసుకున్న ఆయన.. పలు కీలక సూచనలు చేశారు.

ఎస్ఈబీ సమీక్ష సందర్భంగా.. నార్కొటిక్స్‌తో పాటు అక్రమ మద్యాన్ని పూర్తిగా అరికట్టడం, మరింత సమన్వయంతో సచివాలయాల్లోని మహిళా పోలీస్‌ల పనితీరును మెరుగుపర్చడం, దిశ చట్టం.. యాప్‌లను మరింత పక్కాగా అమలు చేసేలా చూడడం.. ఈ నాలుగింటిపై పోలీస్ శాఖ ప్రత్యేక దృష్టి పెట్టాలని సీఎం జగన్ ఆదేశించారు. (మిగతా 2లో)

## సెల్ ఫోన్ దొంగల అరెస్ట్ : 131 ఫోన్లను యజమానులకు అందించిన ఎస్పీ



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** జిల్లాలో పోగొట్టుకున్న మొబైల్స్ ను ట్రేస్ చేసేందుకు నవంబర్ 21న జిల్లా ఎస్పీ గౌతమిశాలి ప్రారంభించిన వాట్సాప్ 95052 00100 నెంబర్ కు వచ్చిన ఫిర్యాదులను నమోదు చేసుకున్న సాంకేతిక విభాగం పోలీసులు, వాటిని ట్రేస్ చేసేందుకు నిరంతరం చర్యలు చేపట్టి, నెల వ్యవధిలోనే 131 మొబైల్స్ ను రికవరీ చేసినట్లు జిల్లా ఎస్పీ గౌతమి శాలి ఐపీఎస్., జిల్లా పోలీసు కార్యాలయంలో డిసెంబర్ 19న నిర్వహించిన సమావేశంలో వివరాలను వెల్లడించారు.జిల్లా ఎస్పీ మాట్లాడుతూ బాధితులు పోగొట్టుకున్న మొబైల్స్ గురించి పోలీసులకు సులువుగా ఫిర్యాదు చేసేందుకు జిల్లా పోలీసుశాఖ గత నెలలో ప్రత్యేకంగా ఒక వాట్సాప్ నెంబరును ఏర్పాటు చేసిందన్నారు. ఈ నెంబరు కు వచ్చిన ఫిర్యాదులను నమోదు చేసుకున్న సాంకేతిక విభాగం పోలీసులు, వాటిని ట్రేస్ చేసేందుకు సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించారన్నారు.

ఇందులో భాగంగా ఇతర రాష్ట్రాలు, జిల్లాలైన, రాజస్థాన్, మహారాష్ట్ర, కేరళ, తమిళనాడు, ఒడిషా మరియు తెలంగాణ రాష్ట్రాల్లో, గుంటూరు, పశ్చిమ గోదావరి, తూర్పుగోదావరి, శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం జిల్లాలో ఉన్న వారి (మిగతా 2లో)

## కార్పొరేట్ ఆసుపత్రులకు దీటుగా ప్రభుత్వ ఆసుపత్రుల అభివృద్ధి



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** కార్పొరేట్ ఆసుపత్రులకు దీటుగా ప్రభుత్వ ఆసుపత్రులను అభివృద్ధి చేసేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి కృషి చేస్తున్నారని రాష్ట్ర ఆరోగ్య శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ ఎంటి కృష్ణబాబు అన్నారు. సోమవారం ఉదయం విమ్స్ లో రూ.1.5 కోట్లతో ఏర్పాటు చేసిన బ్లడ్ బ్యాంకును జిల్లా కలెక్టర్ డా.ఎ.మల్లికార్జునతో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ కార్పొరేట్ ఆసుపత్రి తరహాలో వైద్యంతో పాటు, ఇతర మౌలిక సౌకర్యాలలో కూడా ప్రభుత్వ ఆసుపత్రులను అభివృద్ధి చేస్తున్నామన్నారు. మెడికల్ ఎడ్యుకేషన్ రీసెర్చ్ కార్పొరేషన్ ఏర్పాటు చేసి ప్రభుత్వ ఆసుపత్రుల అభివృద్ధికి కావలసిన నిధులను సమకూర్చనున్నామన్నారు. నాడు- నేడు కార్యక్రమంలో భాగంగా ఇప్పటికే రాష్ట్రంలోని ఆసుపత్రులకు వందల కోట్ల రూపాయలను కేటాయించడం జరిగిందన్నారు. అందులో భాగంగా కేజీహెచ్ అభివృద్ధికి సుమారు 600 కోట్లతో నాడు -నేడు కార్యక్రమాలను చేపట్టనున్నట్లు తెలిపారు. అలాగే తిరుపతి సిమ్స్, తరహాలో విశాఖలో విమ్స్ ఆస్పత్రి అభివృద్ధి చేయనున్నామని తెలిపారు. రెండు మూడు నెలల్లో 250 కోట్లతో విమ్స్ లో నూతన భవనాలను నిర్మించనునట్లు తెలిపారు. విమ్స్ ను సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిగా తీర్చిదిద్దుతున్నామని, విమ్స్ లో న్యూరో సర్జరీ, కార్డియాలజీ విభాగాలను సూపర్ స్పెషాలిటీల విభాగాలుగా అభివృద్ధి చేయనున్నామన్నారు. అలాగే జాతీయ రహదారికి దగ్గరలో ఉన్నందున, ట్రోమా కేర్ సెంటర్, సెంటర్ ఫర్ ఎక్సలెన్స్ ఏర్పాటు చేసేందుకు ప్రణాళిక రూపొందిస్తున్నామని తెలిపారు. గత ఏడాది కాలం నుంచి విమ్స్ ఆస్పత్రిలో అత్యధిక శస్త్ర చికిత్సలు జరుగుతున్నాయని అన్ని సర్జరీలను ఆరోగ్యశ్రీ ద్వారా ఉచితంగా చేయడం జరుగుతుందన్నారు. ఇప్పటివరకు బ్లడ్ స్టోరేజ్ మాత్రమే కలిగి ఉన్న విమ్స్ ఆస్పత్రికి 1000 యూనిట్లు సామర్థ్యం కలిగిన బ్లడ్ బ్యాంకు ను ఏర్పాటు చేసామన్నారు. త్వరలో విమ్స్ కు కేథ ల్యాబ్ ను కూడా ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ తో కలిసి విమ్స్ ఆసుపత్రిలో వివిద విభాగాలను పరిశీలించారు.

ఈ కార్యక్రమంలో విమ్స్ డైరెక్టర్ డాక్టర్ కె.రాంబాబు, కె.జి.హెచ్ సూపరింటెండెంట్ డా.మైథిలీ, ఆర్ ఎం ఓ డాక్టర్ హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్ ఇంటర్నేషనల్ 50వ వార్షిక సమ్మేళనానికి మాజీ ఉప రాష్ట్రపతి




**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** లయన్స్ క్లబ్స్ ఇంటర్నేషనల్ ISAME ఫోరమ్ 50వ వార్షిక సమ్మేళనం ముగింపు సమావేశంలో మొదటి సెషన్ 3 rokula కార్యక్రమాలను విశ్లేషణ చేయడం జరిగింది ప్రముఖ సోషల్ సర్వీస్ కార్యకర్త Forbes 30 Under 30, 2016 విజేత

CEO of Dexterity Global. శరత్ వివేక్ సాగర్ ఈరోజు సభను ఉద్దేశించి మాట్లాడడం జరిగింది

సభను ఉద్దేశించి మాట్లాడుతూ జాతీయ నాయకత్వం భారతదేశం స్వతంత్రం రాకముందు నాయకులు, స్వతంత్రం వచ్చిన తర్వాత దాన్ని పరిరక్షించడానికి ఉద్భవించిన నాయకులు అలాగే శాస్త్రీయ పరంగా దేశాన్ని ప్రగతి పథంలో నడిపించే నాయకులు ఉన్నారని వీరిలో కేవలం కొద్దిపాటి మంది మినహా మిగి లిన వారందరూ విదేశాలలో విద్యార్థు షించి మన దేశం కోసం పాటుపడిన వాళ్లే కానీ మనదేశంలో నిరుపేద కుటుంబానికి గ్రామస్థాయిలో విద్యను అభ్యసించి జాతీయ స్థాయిలోనే కాకుండా అంతర్జాతీయ స్థాయిలో నాయకత్వానికి శ్రీకారం చుట్టిన వారిలో ఒక అబ్దుల్ కల్పనా చావ్లా ఇలాంటి వారి మాత్రమే కనిపిస్తారు తప్ప మిగిలిన వారికి ఆ అవకాశం లేకపోవడం వల్ల అదే ప్రేరణతో 16 సంవత్సరాల వయసులో ప్రారంభించిన Dexterity Global. ఉద్యమం సర్వీస్ ద్వారా ఈరోజు కోటి 46 లక్షల మందికి దేశ విదేశాలలో స్కాలర్షిప్లు వచ్చేలా చేయడం జరిగిందని అదేవిధంగా లైన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ కూడా జాతి నాయకుల తయారు చేయడానికి గ్రామస్థాయిలో అవకాశాలు లేని వారికి అవకాశం కల్పించాలని తెలియజేయడం జరిగింది

ఐదు సంవత్సరాల పిల్లవాడు మూడు సంవత్సరాల పిల్లవాడికి చెయ్యి పట్టుకుని నడిపిస్తే ఐదు సంవత్సరాల కుర్రవాడు నాయకుడిగా పిలుస్తాడని అదే విధంగా 12 సంవత్సరాల కుర్రవాడు ఒక ముసలివాడికి అప్లికేషన్ గురించి నేర్పితే 12 సంవత్సరాలు వాడు నాయకుడిగా పర్యటించబడతాడని నాయకత్వానికి వయసుతో సంబంధం లేదు. మీరు చేసే సహాయమే ప్రధానం కాబట్టి అపరంగా నాయకత్వాన్ని ఇవ్వాలని తెలియజేయడం జరిగింది ఆయన ప్రసంగాన్ని ముగిస్తూ మారుతున్న పరిస్థితుల్లో తరాల అంతర్యంలో కొత్త తరాల (మిగతా 2లో)

## కాపులప్పాడలో వ్యర్ధాల డంపింగ్ పై కమిషనర్ ఆగ్రహం



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** కాపులుప్పాడ డంపింగ్ యార్డ్ లోని వ్యర్థాలను ప్రధాన మార్గం ఇరువైపులా వేయడంపైన, రికార్డులు సరిగా నిర్వహించనందున జివిఎంసి కమిషనర్ పి రాజా బాబు, శానిటరీ ఇన్స్పెక్టర్ పై ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం క్షేత్ర స్థాయి పర్యటనలో భాగంగా కాపులుప్పాడ డంపింగ్ యార్డ్ ను అధికారులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ వ్యర్థాలు విచ్చలవిడిగా డంపింగ్ చేయకుండా చూడాలని అధికారులకు సూచించారు. రికార్డులు సరిగా నిర్వహించనందున వాహనాలలో వచ్చిన వ్యర్థాలను లోపలకు తీసుకెళ్లి ఒక క్రమ పద్ధతిలో డంపింగ్ చేయవలసిన బాధ్యత శానిటరీ ఇన్స్పెక్టర్ దేనని, వ్యర్థాలు ప్రధాన మార్గం ఇరువైపులా వేయడంపై శానిటరీ ఇన్స్పెక్టర్ పై ఆగ్రహం వ్యక్తం చేస్తూ ఛార్జ్ మెమో ఇవ్వాలని అదనప కమీషనర్ డాక్టర్ వి సన్యాసిరావును ఆదేశించారు. ప్రధాన గేట్లకి ఇరువైపులా ఉన్న వ్యక్తులను వారం రోజుల్లో లోపలికి తరలించాలని అధికారులను ఆదేశించారు. ప్రధాన మార్గంలో 360 డిగ్రీస్ సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అనంతరం వేయింగ్ మిషన్ ను పరిశీలించి తడి-పొడి వ్యర్థాలు ఎంతెంత పరిమాణంలో వస్తున్నాయని ఆరా తీశారు. తదుపరి జిగ్మా, జిందాల్ ను సందర్శించారు. జిందాల్ కంపెనీ విద్యుత్ కు అవసరమయ్యే 1200 టన్నుల వ్యర్థాలకు గాను జివిఎంసి 800 టన్నుల వ్యర్థాలు సప్లై చేస్తుందని మరో 4 టన్నులు వ్యర్థాలను పెంచాలని కమిషనర్ కు ఫ్యాక్టరీ యాజమాన్యం కోరారు. ప్రస్తుతం 10 మెగావాట్ల విద్యుత్తు ఉత్పత్తి చేస్తున్నామని దీనిని ఏపీఎస్సిసిబి గ్రిడ్ కి పంపిణీ చేస్తున్నామని తెలిపారు.

ఈ పర్యటనలో అదనప కమిషనర్ డాక్టర్ వి సన్యాసిరావు, ప్రధాన వైద్యాధికారి డాక్టర్ కెఎస్ఎల్జి శాస్త్రి, జోనల్ కమిషనర్ బొడ్డేపల్లి రాము, ఎఎంఓహెచ్ డాక్టర్ ఎన్. కిషోర్, పర్యవేక్షక ఇంజనీర్ కృష్ణారావు, ఇతర అధికారులు, జిందాల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ
వధూవరుల వివాహ పరిచయ వేదిక
తేదీ:25డిసెంబర్ 2022
ఉదయం 10గంటల నుండి.
వేదిక: శ్రీ కామాక్షి పీఠం, కృష్ణా రావు వీధి
కూచిమంచి వారి అగ్రహారం
అమలాపురం, కోనసీమ జిల్లా.
అన్ని వయసుల వారికి తగిన
సుమారు 500మంది వధూవరుల వివరములు కలవు.
ఒక సారి రిజిస్ట్రేషన్ చేయండి
వివాహం కుదిరేవరకు సేవలు పొందండి.
ఆరేళ్ళలో 1200 పైగా వివాహాలు జరిగిన
విజయవంతమైన వివాహ వేదిక
జనహిత మ్యాట్రిమొనీ, విశాఖపట్నం.
ఫోన్లు: అమలాపురం: 85558 06336 హరి.
విశాఖపట్నం: 9393949345,
కాకినాడ: 99494 13661 కె.బి.రామారావు &
7013118088.ఆర్.వి.టి. సత్యనారాయణ
వైజాగ్ ఆఫీస్: 7382962196
8054841293 కె.వి.శర్మ

## వన భోజన మహోత్సవంలో స్వాతి దాస్‌కు సన్మానం




**ఆరిలోవ, (విశాఖ సమాచారమ్):** విశాఖ నగర కాపు యువసేన ఆధ్వర్యంలో ముడసర్ల లోవ పార్క్ రోజ్ గార్డెన్ నందు కాపు వనసమారాధన ఘనంగా నిర్వహించారు. ఈ వనభోజనా కార్యక్రమానికి కాపు పెద్దలు, పలు రాజకీయ నేతలు పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో భాగంగా పలువురు కాపు నాయకులకు సన్మానాలు చేశారు. ఈ సందర్భంగా9 వ వార్డు కోరుకొండ వెంకటరత్న స్వాతి దాస్ కు సన్మానం చేశారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షతన విశాఖ నగర కాపు యువసేన అధ్యక్షులు సేనాపతి వెంకటేష్ వహించారు. ఈ కార్యక్రమానికి కాపు జాతి పెద్దలు, రాజకీయాలకు అతీతంగా హాజరయ్యారు.

## సైకిల్ ర్యాలీలు పర్యావరణ పరిరక్షణలో ప్రజలను భాగస్వాములను చేస్తాయి.. డాక్టర్ మాండవీయ

**విజయవాడ, (పీఐబీ):** నేషనల్ బోర్డ్ ఆఫ్ ఎగ్జామినేషన్ ఇన్ మెడికల్ సైన్సెస్ ఈ రోజు ఢిల్లీలో నిర్వహించిన సైకిల్లో ర్యాలీలో కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ మంత్రి డాక్టర్ మన్సుఖ్ మాండవీయ పాల్గొన్నారు. "ధరిత్రిని రక్షించండి జీవితాలను రక్షించండి " నినాదంతో సైకిల్ ర్యాలీ జరిగింది. నిర్మాణ్ భవన్ నుంచి ప్రారంభమైన ర్యాలీ కర్తవ్య మార్గం మీదుగా సాగింది. అనేక మంది ఔత్సాహికులు ఉదయం నిర్వహించిన ర్యాలీలో పాల్గొన్నారు. శారీరక వ్యాయామం చేయడం ఆరోగ్యం రక్షించుకొనే విధంగా ప్రజలను ప్రోత్సహించాలన్న లక్ష్యంతో ర్యాలీని నేషనల్ బోర్డ్ ఆఫ్ ఎగ్జామినేషన్ ఇన్ మెడికల్ సైన్సెస్ నిర్వహించింది.

"గ్రీన్ ఎంపీ"గా గుర్తింపు పొందిన డాక్టర్ మాండవీయ సైకిల్ తొక్కడానికి ప్రాధాన్యత ఇస్తున్నారు. సైకిల్ తొక్కి ఆరోగ్యం, శరీర దారుఢ్యం రక్షించుకోవాలని డాక్టర్ మాండవీయ పిలుపు ఇచ్చారు. శీతాకాల చలిని లెక్క చేయకుండా ర్యాలీ లో పాల్గొన్న వారిని మంత్రి అభినందించారు. " సైకిల్ వల్ల వాతావరణం కలుషితం కాదు. కాలుష్యం లేని వాహనం కాబట్టి పర్యావరణ సమస్యలను పరిష్కరించడానికి చక్రం గణనీయంగా సహాయపడుతుంది. అనేక అభివృద్ధి చెందిన దేశాలు పెద్ద ఎత్తున సైకిల్‌లను ఉపయోగిస్తున్నాయి. భారతదేశంలో సైకిల్ ని పేదవాడి వాహనంగా పిలుస్తారు, దీనిని ధనవంతుల వాహనంగా మార్చడం మా లక్ష్యం. ఇది "ఫ్యాషన్" నుండి "అభిరుచి"గా మార్చాల్సిన అవసరం ఉంది. గ్రీన్ ఎర్త్ మరియు హెల్త్ ఎర్త్ కోసం సైకిల్ తొక్కడం మన జీవితంలో భాగం చేద్దాం" అని డాక్టర్ మాండవీయ అన్నారు.

ఆరోగ్య పరిరక్షణకు శారీరక వ్యాయామం తప్పనిసరి అని స్పష్టం చేసిన డాక్టర్ మాండవీయ సైకిల్ తొక్కడం కూడా ఒక శారీరక వ్యాయామం అని అన్నారు. "శారీరక మరియు మానసిక ప్రయోజనాల కోసం మన జీవితంలో వ్యాయామాన్ని అలవర్చుకోవాలి. శారీరక కార్యకలాపాలు అనేక అంటు వ్యాధులు, జీవనశైలి వల్ల సంక్రమించే వ్యాధులను దూరంగా ఉంచుతాయి.ఆరోగ్య, పర్యావరణ పరిరక్షణ కోసం "గో-గ్రీన్" కార్యక్రమాన్ని అమలు చేస్తున్న నేషనల్ బోర్డ్ ఆఫ్ ఎగ్జామినేషన్ ఇన్ మెడికల్ సైన్సెస్ ని డాక్టర్ మాండవీయ అభినందించారు.

సైకిల్ ర్యాలీ లో డాక్టర్ మాండవీయ తో పాటు నేషనల్ బోర్డ్ ఆఫ్ ఎగ్జామినేషన్ ఇన్ మెడికల్ సైన్సెస్ అధ్యక్షుడు డాక్టర్ అభిజాత్ షేత్, పాలక మండలి సభ్యులు, సిబ్బంది, అధ్యాపకులు పాల్గొన్నారు.

https://www.youtube.com/watch?v=SgxvYc7i2WI లో కార్యక్రమాన్ని చూడవచ్చు.

**పంచాంగం**

మంగళవారం 20-12-2022
శుభకృత్ నామ సంవత్సరము
దక్షిణాయణం హేమంత రుతువు
మార్గశిర మాసం

తిథి : బ. ద్వాదశి రా. 12.41
నక్షత్రం : స్వాతి ఉ. 10.11
వర్జ్యం : మ. 03.22 ల 04.51




సమస్యలతో సతమతమవడం కంటే సాధకుల సహాయం కోరుట మేలు.

బ్రహ్మశ్రీ హనుమద్దాస్ స్వామీజీ గారు ప్రస్తుతం చెన్నైలో ఉన్నారు.

సెల్ : 9440537607


## 13 వ వార్డు లో ముగ్గుల పోటీలు



**ఆరిలోవ, (విశాఖ సమాచారమ్):** ఈ నెల 21న రాష్ట్ర ముఖ్యమంత్రి వై స్ జగన్మోహన్ రెడ్డి జన్మదినం పురస్కరించుకుని విశాఖ తూర్పు నియోజకవర్గ సమన్వయకర్త , చైర్ పర్సన్ అక్కరమాని విజయనిర్మల వెంకట్రావు ఆదేశాల మేరకు. ముగ్గులు, ఆటల పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తూర్పు వైసీపీ నాయకులు అక్క ర మా ని వెంకట్రావు పాల్గొన్నారు. ఆయనతోపాటు 13వ వార్డ్ కార్పొరేటర్ కెల్లా సునీత సత్యనారాయణ పర్యవేక్షణ లో ఏర్పాటు చేసిన పలు ఆటల పోటీలలో మహిళలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వాలంటరీలు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## రీసర్వే పట్ల అందరికీ అవగాహన కల్పించాలి



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** జగనన్న శాశ్వత భూ హక్కు- భూ రక్ష జరుగుతున్న భూముల రీసర్వే పట్ల అందరికీ అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లాలోని అన్ని మండలాల ప్రత్యేక అధికారులు తాసిల్దార్లు ఎంపీడీవోలతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో ఆయన మాట్లాడుతూ రీసర్వే వల్ల కలిగే లాభాలను రైతులకు తెలియజేయాలన్నారు. సర్వే ద్వారా ఇకమీదట ఇప్పుడున్న వారికి, భావితరాల వారికి ఏ విధమైన భూ సమస్యలు ఉండవని అన్నారు. విస్తీర్ణం, భూమి సంక్రమించిన విధానం, సర్వే నెంబరు ఖాతా నంబర్లతో పాటు సరిహద్దులు భూమి మ్యాపు కూడా ఉంటుందన్నారు.

జిల్లాలో చేపట్టిన ఇళ్ల నిర్మాణాలు, ఇతర అభివృద్ధి పనులను మరింత వేగవంతం చేయాలన్నారు. ఈ సమావేశంలో జెసి కల్పనా కుమారి, డి ఆర్ ఓ పి.వెంకటరమణ, అన్ని మండలాల ప్రత్యేక అధికారులు వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## 12 వ వార్డులో ఆటల పోటీలు



**ఆరిలోవ, (విశాఖ సమాచారమ్):** ఆంధ్రరాష్ట్ర ముఖ్యమంత్రి వై స్ జగన్మోహన్ రెడ్డి జన్మదినం పురస్కరించుకుని విశాఖ తూర్పు నియోజకవర్గ సమన్వయకర్త , వివిఎంఆర్డిఏ చైర్ పర్సన్ అక్కరమాని విజయనిర్మల ఆధ్వర్యంలో 12వ వార్డ్ కార్పొరేటర్ అక్కరమాని రోహిణీరామన్ పర్యవేక్షణలో సోమవారం ఏర్పాటు చేసిన పలు ఆటల పోటీలలో మహిళలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

ఈ కార్యక్రమంలో 12 వ వార్డ్ వైసిపి అధ్యక్షుడు కన్నేటి సుబ్బారెడ్డి, రాష్ట్ర సేవాదల్ ప్రధాన కార్యదర్శి సత్తి మందా రెడ్డి, విశాఖ యూత్ జనరల్ సెక్రటరీ చొక్కర శేఖర్, నగరాల డైరెక్టర్ మీనాక్షి, సీనియర్ నాయకులు బాలరాజు, మైనారిటీ విభాగం హుస్సేన్, రత్నం, శ్రావణి, రొంగలి శ్రీను, కృష్ణారావు, రాజు తదితరులు పాల్గొన్నారు.

## భారతీయ వ్యవసాయ శాస్త్రవేత్త ఈడుపుగంటి వెంకట సుబ్బారావు జయంతి. (డిసెంబర్ 20)



ఈడుపుగంటి వెంకట సుబ్బారావు M.Sc. Ph.D. ప్రముఖ వ్యవసాయ శాస్త్రవేత్త. ఈయన ఐ.వి.సుబ్బారావుగా సుపరిచితులు . పశ్చిమ గోదావరి జిల్లా తణుకు సమీపంలోని పసలపూడి గ్రామంలో డిసెంబర్ 20,1934 లో జన్మించారు . ఈయన తల్లిదండ్రులు అచ్చన్న, మున్నెమ్మ. ఈయన ఆంధ్ర విశ్వవిద్యాలయం నుండి అగ్రికల్చర్ లో M.Sc. చేశాడు, ఇండియన్ అగ్రికల్చరల్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్, న్యూఢిల్లీ నుంచి Ph.D. పొందారు . ఈయన ఆచార్య ఎన్.జి. రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ బాధ్యతలు చేపట్టే ముందు విశ్వవిద్యాలయంలో పరిశోధన యొక్క డైరక్టర్ గా ఉన్నారు . ఆచార్య ఎన్.జి. రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం ఉపకులపతిగా వరుసగా రెండుసార్లు బాధ్యతలు నిర్వర్తించి 2003 లో పదవీ విరమణ చేశారు . ఈ విశ్వవిద్యాలయం, ఈయన ఆధ్వర్యంలో ఇండియన్ సైన్స్ కాంగ్రెస్‌ను నిర్వహించి, దేశం లోనే, దీనిని నిర్వహించిన మొదటి వ్యవసాయ విశ్వవిద్యాలయముగా పేరు తెచ్చుకొన్నది. అయన 2006 లో నిర్వహించిన 93 వ కాంగ్రెస్ కు జనరల్ ప్రెసిడెంట్ గా ఉన్నారు .

ఈయన వ్యవసాయ రంగానికి చేసిన ప్రముఖ సేవలకు 2002 లో భారత ప్రభుత్వం నుండి పద్మశ్రీ పురస్కారాన్ని స్వీకరించారు . వీరు 2004 లో బోర్‌లోగ్ అవార్డు ను,2007 లో అశుతోష్ ముఖర్జీ స్మారక అవార్డు అందుకున్నారు. ఈయన 75 సంవత్సరాల వయస్సులో 2010 ఆగష్టు 14 న క్యాన్సర్‌తో మరణించారు .

డా. జొన్నకూటి ప్రమోద్ కుమార్
9490833108.

## రైతులు పాస్ పుస్తకాలపై జగన్ ఫోటోలు తొలగించాలి

**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా రైతు శాశ్విత భూమిపై హక్కు కల్పించాలని చేపడుతున్న భూసమగ్ర భూసర్వే వైసిపి ప్రభుత్వం జగన్ రెడ్డి సొంత ప్రచారానికి వాడుకోవడం రాజ్యాంగ విరుద్ధమని తెలుగుదేశం పార్టీ నాయకులు కొణతాలవెంకటరావు ఘాటుగా విమర్శించారు. తాతలు దండ్రుల నుండి వారసత్వంగా వస్తున్న జిరాయితి భూములకు జగనన్న శాశ్వత భూహక్కు మరియు, భూరక్షణ పథకం అని పెరు పెట్టి జగన్ రెడ్డి పోటోతో వేసుకోవడం దారుణమని అనేక సంవత్సరాలు నుండి ధళితులు గిరిజనులు పేదలు సాగు చేసుకుంటున్న భూములకు హక్కు కల్పించి పట్టాలు పాస్ బుక్కులు ఇస్తే జగన్ రెడ్డి పోటో వేసుకుంటే అర్ధముందని, తాతల దండ్రులు కాలంనుండి సక్రమించిన ఆస్తికి జగన్ రెడ్డి పోటో ఎలా పెట్టుకుంటారని వెంకటరావు ప్రశ్నించారు.ఎవరైనా న్యాయస్థానంను అశ్రమించడం లేదా ప్రశ్నించిన ప్రభుత్వం వద్ద సమాదానం లేదన్నారని వెంటనే ప్రవేటు భూములపై జగన్ రెడ్డి పోటోతో ఇస్తున్న పాస్ బుక్కు పై బొమ్మను తొలగించాలని వెంకటరావు డిమాండ్ చేసారు. శాశ్వత భూహక్కు పత్రం అని పేరుపెట్టి నప్పుడు ముఖ్యమంత్రి పోటో ఎలా వేస్తారని తన సొంత పార్టికి, శాశ్వత అద్యక్షులుగా ఉండటానికి చేల్లుబాటు కాదని ఎన్నికల కమిషన్ తేల్చి చేప్పినప్పుడు శాశ్వత భూహక్కు పత్రానికి పోటో మాత్రం ఎలా శాశ్వతంగా వెస్తారని జగన్ రెడ్డి శాశ్వత సిఎంగా ఉండిపోతారా! అని వెంకటరావు ప్రశ్నించారు. 75 సంవత్సరాల భారతదేశ చరిత్రలో ఎంతోమంది పాలకులు మారినా ప్రవేటు భూములకు పాస్ బుక్కులు ఇచ్చినప్పుడు పాస్ బుక్కులు పై ఏ ముఖ్యమంత్రులు పోటోలు వేసి ఇచ్చిన దాఖలాలు లేవని కేవలం ప్రభుత్వ సింబల్ మాత్రమే ఉండేదని,గతంలో కూడా ప్రభుత్వ కార్యాలయాలకు,వైఎస్సార్ పార్టీ రంగులు వేసినప్పుడు,కోర్టులు మొట్టికాయలు వేసిన సంగతిని గుర్తుచేసారని రాష్ట్ర ప్రభుత్వ రైతులకు న్యాయం చేయాలని శాశ్వతంగా భూమి సమస్యలు పరిష్కారం చేయాలని భూమి

## (మొదటి పేజీ తరువాయిలు)

### ఏపీలో మండల కోఆర్డినేటర్ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్

రూల్ ఆఫ్ రిజర్వేషన్ ద్వారా అభ్యర్థులను ఎంపిక చేస్తారు. ఎంపికైన అభ్యర్థులు మండల పరిషత్ కేంద్రాల్లో పనిచేయాలి. ఆసక్తి, అర్హత ఉన్న అభ్యర్థులు ఆన్‌లైన్ లో దరఖాస్తు చేసుకోవాలి. ఎంపికైన వారికి నెలకు రూ.10 వేలు జీతంగా చెల్లిస్తారు.

### నార్కొటిక్స్ రహిత రాష్ట్రంగా ఏపీ

అలాగే.. రాష్ట్రాన్ని నార్కొటిక్స్ రహిత ప్రాంతంగా తీర్చి దిద్దడంలో ఎక్సైజ్, ఎస్ఈబీ అధికా రులతో పోలీస్ శాఖ మరింత సమ న్వయంతో పని చేయాలని కోరారు. అదే విధంగా దిశ యాప్ విని యోగం, కాల్స్, వేగంగా స్పందించడం వంటి వాటిపై అన్ని చోట్లా మాక్ డ్రిల్స్ నిర్వహించాలని సీఎం జగన్ సూచించారు.

**ఇకపై వారంలో రెండు సమావేశాలు**

మరింత సమర్థవంతంగా పని చే సేందుకు ప్రతి మంగళవారం సమ న్వయ సమావేశం నిర్వహించాలని సీఎం జగన్ ఆదేశించారు. అక్రమ మద్యం నియంత్రణ దిశలో ఎస్ఈబీ, ఎక్సైజ్ అధికారులు తీసు కున్న చర్యలు, గంజాయిసాగు అరికట్టడంపై సమీక్షించాలన్నారు. అలాగే.. ప్రతి గురువారం పోలీస్ ఉన్నతాధికారులు సమావేశం కావాలన్నారు. జిల్లా ఎస్పీలతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి.. నార్కొటిక్స్, అక్రమ మద్యాన్ని అరి కట్టడం, సచివాలయాల మహిళా పోలీసులతో సమన్వయం, దిశ చట్టం, యాప్ ఇంకా సమర్థ వినియోగంపై సమీక్షించాలని, ఇక నుంచి ఇవన్నీ రెగ్యులర్‌గా జరగా లని సీఎం జగన్ అధికారులకు స్పష్టం చేశారు.

**కాలేజీలు, వర్సిటీల్లో ప్రచారం**

ఎస్ఈబీ టోల్‌ఫ్రీ నెంబర్.. 14500తో పాటు, నార్కొటిక్స్ నియంత్రణపై అన్ని కాలేజీలు, యూనివర్సిటీల వద్ద పెద్ద హోర్డింగ్స్ ఏర్పాటు చేయాలని, విద్యార్థులు నార్కొటిక్స్ విని యోగించకుండా అరికట్టాలని సీఎం జగన్ కోరారు. వచ్చే మూడు, నాలుగు నెలల్లో నార్కొటిక్స్ రహిత రాష్ట్రంగా ఏపీని తీర్చి దిద్దాలని ఆయన ఆకాంక్షించారు. అదే లక్ష్యంతో పోలీస్, ఎక్సైజ్ శాఖ అధి కారులు పని చేయాలని కోరారు. మన యూనివర్సిటీలు, కాలేజీలు.. అన్నీ జీరో నార్కొటిక్స్‌గా ఉండాలి. అదే ఆయా శాఖల లక్ష్యం కావాలి. ఇందు కోసం నెల రోజుల్లో అన్ని కాలేజీలు, వర్సిటీల్లో హోర్డింగ్‌ల ఏర్పాటు పూర్తి కావాలి అని చెప్పారు.

**పటిష్టం చేయండి**

మహిళా పోలీసులు, దిశ చట్టం, యాప్‌ను ఇంకా పటిష్టం చేయాలి. మహిళా పోలీసుల పనితీరు ఇంకా మెరుగుపర్చడంపై దృష్టి పెట్టాలి. రాష్ట్రంలో దాదాపు 15 వేల మంది మహిళా పోలీస్‌లు ఉన్నారు. ఇంకా దిశ చట్టాన్ని ఇంకా బాగా అమలు చేయాలి. యాప్ డౌన్‌లోడ్స్ పెరగాలి అని సీఎం జగన్.. సంబంధిత అధికారులకు తెలిపారు.

**ప్రత్యామ్నాయ ఉపాధి చూపాలి:**

గంజాయిసాగుదార్లకు వ్యవసాయం, పాడి వంటి ప్రత్యామ్నాయ ఉపాధి మార్గాలు చూపాలి. అప్పుడు వారికి శాశ్వత ఉపాధి కల్పించినట్లు కూడా అవుతుంది. గంజాయి సాగుదార్లను మార్చే విధంగా, 'ఆపరేషన్ పరివర్తన్' నిర్వహించాలని సీఎం జగన్ సూచించారు.

**ఎస్ఈబీ ఇంకా సమర్థంగా..**

అక్రమ మద్యం గురించి కానీ, పబ్లిక్ ప్లేసెస్‌లో మద్యపానం కానీ.. ఇసుక ఎక్కువ ధరకు అమ్మడం కానీ.. ఇలా దేనిపై ఫిర్యాదు వచ్చినా ఎస్ఈబీ అధికారులు వెంటనే స్పందించాలి. తగిన చర్య తీసుకోవాలి. ఆ విధంగా ఎస్ఈబీ మరింత సమర్థంగా పని చేయాల్సిన అవసరం ఉంది. ఎస్ఈబీ పరిధి కేవలం లిక్కర్ వరకే కాకుండా నార్కొటిక్స్, గంజాయి, గుట్కాలు.. వంటి వాటి విషయాల్లో కూడా కఠినంగా వ్యవహరించాలి. లోకల్ ఇంటలిజెన్స్‌ను (నిఘా)ను బాగా వినియోగించుకోవాలి.

**ప్రత్యేక గుర్తింపు రావాలి..**

మనం చేసిన పనుల వల్ల అవార్డులు రావాలి. దేశంలో ఎక్కడ మన మాదిరిగా సచివాలయాల్లో మహిళా పోలీసులు లేరు. కాబట్టి వారిని పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలి. దాని వల్ల మంచి ఫలితాలు రాబట్టవచ్చు. దేశమంతా మనవైపు చూసేలా మన చర్యలు ఉండాలి. ఆ స్థాయిలో పనితీరు చూపాలి.

**ఆర్వోఎఫ్ఆర్ పట్టా భూములు..**

రాష్ట్రంలో 1.15 లక్షల కుటుంబాలకు 2.82 లక్షల ఎకరాలకు సంబంధించి ఆర్వోఎఫ్ఆర్ పట్టాలు ఇచ్చామన్న సీఎం, ఆ భూముల అభివృద్ధికి సంబంధించి తీసుకున్న చర్యలపై నివేదిక ఇవ్వాలని అధికారులను సీఎం జగన్ ఆదేశించారు. రాష్ట్రంలో మద్యం విక్రయాలు, అక్రమ మద్యం నియంత్రణ, ఆ దిశలో తీసుకున్న చర్యలు, గంజాయి సాగు ధ్వంసం, ఆ సాగుదార్లపై తీసుకున్న చర్యలు, కేసుల నమోదు.. వంటి అన్నింటిపై సమీక్షలో అధికారులు వివరించారు.

ఎస్ఈబీ సమీక్ష సమావేశానికి.. డిప్యూటీ సీఎం (ఎక్సైజ్) కే. నారాయణ స్వామి, హోంమంత్రి తానేటి వనిత, డీజీపీ కేవి. రాజేంద్రనాథ్ రెడ్డి, రెవెన్యూ శాఖ స్పెషల్ సీఎస్ రజత్ భార్గవ, ఎక్సైజ్ శాఖ కమిషనర్ వివేక్ యాదవ్, ఎస్ఈబీ కమిషనర్ ఏ.రవిశంకర్, ఎస్ఈబీ డైరెక్టర్ రమేష్ రెడ్డి, ఇతర ఉన్నతాధికారులు హాజరయ్యారు.

### సెల్ ఫోన్ దొంగల అరెస్ట్ : 131 ఫోన్లను యజమానులకు అందించిన ఎస్పీ

దగ్గర, పోయిన మొబైల్స్ ను వినియోగిస్తున్నట్లుగా గుర్తించామన్నారు. సాంకేతిక విభాగం పోలీసులు మొబైల్స్ వినియోగిస్తున్న వారితో మాట్లాడి, ఆయా ప్రాంతాల నుండి వాటిని రికవరీ చేసామన్నారు. సుమారు రూ.25 లక్షల విలువైన 131 మొబైల్స్ ను వివిధ ప్రాంతాల నుండి తిరిగి స్వాధీనం చేసుకున్నామని జిల్లా ఎస్పీ తెలిపారు.

స్వాధీనం చేసుకున్న మొబైల్స్ లో ఐ-ఫోను, శాంసంగ్ ఎస్ 1,ఒన్ ప్లస్, రియల్ మీ, ఒప్పో, రెడ్మి తదితర కంపెనీలకు చెందినవి ఉన్నాయన్నారు. వాట్సాప్ నెంబర్ కు వచ్చిన ఫిర్యాదుల ఆధారంగా మొబైల్సు ను తిరిగి ఫిర్యాదుదారులకు జిల్లా ఎస్పీ అందజేసారు. ఈ మొబైల్స్ ను రికవరీ చేయుటలో ఎంతో శ్రమించి, పనిచేసిన ఐటీ కోర్ ఎస్ఐ ఎం.రఘువర్మ, సాంకేతిక సిబ్బంది పి.అనంత కళ్యాణ్, పి.అప్పలకొండ, బి.దిలీప్ మరియు జె.నరేష్ ఇతర సిబ్బందిని జిల్లా ఎస్పీ Ms గౌతమి శాలి అభినందించారు.

రికవరీ చేసిన 131 మొబైల్స్ ను బాధితులకు జిల్లా ఎస్పీ అందజేసారు. త్వరితగతిన తమ వాట్సాప్ ఫిర్యాదులపై చర్యలు చేపట్టిన జిల్లా పోలీసుల పనితీరు పట్ల బాధితులు తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు.మొబైల్ ఫోన్ జీవితంలో ఒక భాగమైందని, పర్సనల్ సమాచారం, జ్ఞాపకాలు, ఫోన్ ద్వారా ఆర్థిక లావాదేవీలు తదితర మొబైల్ లో నిక్షిప్తమై ఉంటాయని, అటువంటిమొబైల్ ఫోన్లు రికవరీ చేసి ఇవ్వడం ఆనందంగా ఉందని ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ ని , సాంకేతిక విభాగానికి చెందిన పోలీసులకు బాధితులుకృతజ్ఞతలు తెలిపారు. మొబైల్ ట్రేస్ చేసిన టెక్నికల్ విభాగం వెబ్ పోర్టల్ ను రూపొందించిన విజ్ఞాన్ ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులను ఎస్పీ అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ గారితో పాటు అదనపు ఎస్పీ శ్రీ బి.విజయ భాస్కర్ , ఐటీ కోర్ విభాగం ఎస్సై రఘు వర్మ , సిబ్బంది మరియు వివిధ ప్రాంతాల నుండి రికవరీ చేసిన మొబైల్ ఫోన్లను అందుకునేందుకు వచ్చిన బాధిత ప్రజలు పాల్గొన్నారు.

### లయన్స్ ఇంటర్నేషనల్ 50వ వార్షిక సమ్మేళనానికి మాజీ ఉప రాష్ట్రపతి

తరాలు పాత తరాల కంటే చాలా తెలివిగా చురుకుగా ఉంటున్నారని వాళ్ళ యొక్క తెలివితేటలను అదే రీతిలో జాతి అభివృద్ధికి పాటి పడేలా చేయాలని తెలియజేస్తూ ఇదే విషయాన్ని 150 సంవత్సరాల క్రితం స్వామి వివేకానంద ముందు నువ్వు మారి తర్వాత మీ సమాజాన్ని మారే ప్రయత్నం చెయ్ అని చెప్పి ఇచ్చిన పిలుపు తమ సంస్థకు ప్రేరణని అదే రీతిలో లైన్స్ సభ్యులు కూడా ముందుకు నడవాలని తెలియజేయడం జరిగింది.

తదనంతరం ముఖ్య అతిథిగా విచ్చేసిన భారత మాజీ ఉపరాష్ట్రపతి ఎం వెంకయ్య నాయుడు మాట్లాడుతూ తాను ప్రత్యేకించి ఈ కార్యక్రమానికి రావడానికి రెండు ప్రధాన కారణాలు ఉన్నాయని వాటిలో మొదటిది 14 దేశాల నుండి వచ్చిన ప్రతినిధులు అందరినీ కలవాలని వాళ్ళతో ముచ్చరించాలని అదేవిధంగా సేవా యజ్ఞంలో ముందుకు నడుస్తున్న మిమ్మల్ని అభినందించి ప్రోత్సహించాలని ఈ కార్యక్రమానికి రావడం జరిగిందని తెలియజేశారు ప్రస్తుత సమాజంలో కులాలు మతాలు జాతులు, ఖండాలు అంటూ ఉన్న పరిస్థితుల్లో వసుదైక కుటుంబాన్ని సృష్టించే మీ లైన్స్ క్లబ్ సభ్యులందరూ కూడా అన్యాయిదాల నిరోధించడానికి bedalanu తొలగించడానికి ఒక కొత్త మార్గాన్ని వేయాలని కోరడం జరిగింది అదేవిధంగా పర్యావరణం గురించి పీడియాట్రిక్ క్యాన్సర్ గురించి లైన్స్ సభ్యులు చేస్తున్న కృషిని వారు అభినందించారు ప్రత్యేకించి పర్యావరణం కాపాడడంలో మీరు అందరికీ మేలుకొలుపు కావాలని రాబోవు తరాలకు మంచి వాతావరణాన్ని పరిరక్షించే బాధ్యత మీ బుజస్కాంతాలపైనే ఉందని వారు తెలియజేయడమైనది ఈ సందర్భంగా స్పీడ్ పెయింటింగ్ వేసిన విలస్ నాయక్‌ని ముఖ్య అతిథిగా విచ్చేసిన వెంకయ్య నాయుడు గారు అభినందిస్తూ ఏ రంగంలో ఎవరికి ప్రవేశిస్తున్న ఆ రంగమాలిని అభినందించి తీరాలని అతని శాస్త్రవేత్త కావచ్చు పెయింటర్ కావచ్చు అక్కడ ఏమి చేస్తున్నారని కాదు ఆ రంగంలో ఆ కృషిని అభినందిస్తే అన్ని రంగాలు అభివృద్ధి చెంది ఆదేశాలు సమృద్ధిగా తీర్చిదిద్దబడతాయని చెప్పి తెలియజేయడం జరిగింది. తదనంతరం ఇంటర్నేషనల్ అధ్యక్షులు సభను ఉద్దేశించి సభ్యులందరూ కూడా అవుట్ ఆఫ్ బాక్స్ ఆలోచన చేయాలని మనం సమాజంలో అందరి ఆలోచన కంటే భిన్నంగా కొత్త సమాజం కోసం కృషి చేయాలని కోరడం జరిగింది. ఇస్సామీ ఫారం హోస్ట్ కమిటి చైర్మన్ వి.విజయ కుమార్ రాజు కో చైర్మన్ చిగురుపాటి వరప్రసాద్ హోస్ట్ కమిటీ సభ్యులందరినీ అభినందిస్తూ జ్ఞాపికలు బహూకరించడమైంది ఈ మూడు రోజుల కార్యక్రమానికి కృషి చేసిన ప్రతి ఒక్కరికి శిక్షణా తరగతులు నిర్వహించిన వారికి నిర్వహకులకు హొటల్ యాజమాన్యం వారికి వివిధ దేశాల నుంచి వచ్చిన ప్రతినిధులకు హోస్ట్ కమిటీ చైర్మన్ ఎల్‌సిఎఫ్ఎల్‌సిఎఫ్ ట్రస్ట్ విజయ్ కుమార్ రాజు ధన్యవాదాలు తెలియజేస్తూ వందన సమర్పణతో Forum చైర్మన్, ఇంటర్నేషనల్ డైరెక్టర్ వంశీధర్ బాబు గారు 50th ఇస్సామీ ఫారం 50వ ముగింపు పలకడ damainadi. దానికి ముందు 51 వ ఈసామి ఫారం పోస్ట్ చేస్తున్న బంగ్లాదేశ్ కు చెందిన సభ్యులు వచ్చే సంవత్సరం 51st ISAME FORUM KU ఎక్కువ సంఖ్యలో ప్రత్యేకించి భారతదేశ నుంచి ప్రతినిధులు రావాలని బాంగ్లాదేశ్ ఇస్సామీ పోస్ట్ కమిటీ అధ్యక్షులు కోరడం జరిగింది.

# ఎస్.వరకుమారికి డాక్టరేట్

కాకినాడ, (విశాఖ సమాచారమ్): నిపుణుల బృందం సిఫార్సు మేరకు ఎస్.వరకుమారి సిద్ధాంత వ్యాసం "డిజైన్ అండ్ అనాలిసిస్ ఆఫ్ మిమో మైక్రోస్ట్రిప్ అండ్ డైఎలక్ట్రిక్ రెజొనేటర్ యాంటెన్నాస్ ఫర్ వైర్‌లెస్ అప్లికేషన్స్" జెఎన్‌టియుకె అధికారులచే ఆమోద ముద్ర పొందినది. ఈమెకు పిహెచ్‌డి 'డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ' అవార్డు ఎలక్ట్రానిక్స్ & కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ (ఈసిఈ) విభాగంలో లభించినది. శ్రీమతి ఎస్.వరకుమారి తన సిద్ధాంత వ్యాసాన్ని కాకినాడలోని జెఎన్‌టియుకె యూనివర్శిటీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ కాకినాడ (యుసిఇకె) ఈసిఈ విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ డా.పి.వినయ్ కుమార్ గారి ఆధ్వర్య పర్యవేక్షణలో సమర్పించారు.

## డ్రామోజీ తప్పుడు రాతలు-తప్పుడు కథనాలపై మండిపడ్డ జమ్మలమడక



కాకినాడ, (విశాఖ సమాచారమ్): రాష్ట్రంలో ముఖ్యమంత్రి చేస్తున్న సంక్షేమం, అభివృద్ధిపై బురద జల్లటమే పనిగా చంద్రబాబు, తన అనుకూల మీడియా డ్రామోజితో తప్పుడు కథనాలు రాయిస్తున్నారనీ రాష్ట్ర వైసిపి మహిళా విభాగం ప్రధాన కార్యదర్శి జమ్మలమడక నాగమణి మండి పడ్డారు. రాష్ట్రానికి చెందిన భూములు తాకట్టు పెట్టి, ఫోర్ట్ లు అభివృద్ధి చేయటంలో వీరికి కనబడ్డ తప్పు ఏమిటో అర్థం కావడం లేదని, ప్రజలకు మేలు చేయాలన్న సంకల్పంతో చేస్తున్న కార్యక్రమాలు పట్టించుకోకుండా కేవలం తప్పులు వెదకటమే పనిగా పచ్చమీడియా పని చేస్తుందని ఎద్దేవా చేసారు. నిషేదిత భూములంటే ప్రభుత్వ భూములనీ వాటిపై సంరక్షణ, వాటి ద్వారా అభివృద్ధి కూడా చేయటం ప్రభుత్వం యొక్క విధానాలలో భాగమనీ, గతంలో చంద్రబాబు మాదిరిగా రాజధాని నిర్మాణం అంటూ ముప్పై మూడు వేల ఎకరాలు ప్రైవేట్ భూమిని సేకరించి రైతలుకీ కేవలం బాండ్లు ఇచ్చి సదరు భూములపై వేల కోట్ల రూపాయలు అప్పులు చేసి నేటి వరకు సదరు సొమ్ము లెక్కలు చెప్పలేని చంద్రబాబు నేడు జగన్ పై బురద జల్లే ప్రయత్నాలు ముమ్మరంగా చేస్తున్నారనీ, వాస్తవాలు ప్రచురించాల్సిన పచ్చమీడియా కేవలం జగన్ పై తప్పుడు కథనాలు రాస్తున్నారనీ, నాడు చంద్రబాబు చేసిన వేల కోట్ల భూముల అవినీతి ఏనాడు డ్రామోజి రాయలేదనీ, ఇక్కడ చంద్రబాబు రాయిస్తే మాత్రమే కథనాలు వల్లవేస్తున్నారనీ, అన్నారు. ప్రజలు అంతా చూస్తున్నారని ఆరోపణలు,తప్పుడు కథనాలు వలన ప్రయోజనం లేదని హితవు పలికారు.

## నేడు ఓటరు జాబితా పరిశీలకులు బాబు.ఏ రాక

విజయనగరం: ఓటరు జాబితా పరిశీలకులు బాబు.ఏ మంగళవారం జిల్లాకు వస్తున్నారు. ఓటరు జాబితా సంక్షిప్త సవరణలపై జిల్లా కలెక్టర్, ఇ.ఆర్.ఓ.లు, ఏ.ఇ.ఆర్.లతో మధ్యాహ్నం 3.30 గంటలకు కలెక్టర్ కార్యాలయంలో సమీక్షిస్తారు. మధ్యాహ్నం 4.15 గంటలకు రాజకీయ పార్టీల ప్రతినిధుల నుంచి ఓటరు జాబితా సవరణల కార్యక్రమంపై వినతులు, ఫిర్యాదులు, సలహాలు స్వీకరిస్తారు. 4.30 గంటలకు విశాఖ బయలుదేరి వెళతారని జిల్లా కలెక్టర్ శ్రీమతి ఏ.సూర్యకుమారి తెలిపారు.

## భారత నౌకాదళం అమ్ముల పొదిలోకి యుద్ధ నౌక మర్ముగోవా



ముంబై: యుద్ధ నౌక మర్ముగోవా భారత నౌకాదళం అమ్ములపొదిలోకి చేరింది. ముంబైలోని నావల్ డాక్‌యార్డ్‌లో రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ దీన్ని జల ప్రవేశం చేయించారు. ఇది ఒక స్టెల్త్ గైడెడ్ మిస్సైల్ డిస్ట్రాయర్. 75 శాతం స్వదేశీంగా తయారైంది. ఇది పీ 15 బ్రావో తరగతికి చెందిన రెండో నౌక. ఐఎన్ఎస్ మర్ముగోవా మన దేశంలో ఇప్పటివరకు నిర్మించిన అత్యంత శక్తివంతమైన యుద్ధనౌకగా పేర్కొంటున్నారు. ఈ నౌకలో అన్ని రకాల ఆయుధాలు, సెన్సార్లు ఉన్నాయి. పీ 15 బీ క్లాస్ నౌకలు నాలుగు విశాఖపట్నం, మర్ముగోవా, సూరత్, ఇంఫాల్‌లో ఉన్నాయి. గత ఏడాది విశాఖలో ఒకటి జలప్రవేశం చేయగా.. ఇంఫాల్, సూరత్‌లోని నౌకలు త్వరలోనే నౌకాదళంలో చేరనున్నాయి.ఈ యుద్ధనౌకకు ఓడ రేవు నగరం గోవా పేరు పెట్టారు. పోర్చుగీస్ పాలన నుంచి గోవా స్వాతంత్ర్యం పొంది 60 ఏండ్లు పూర్తయిన సందర్భాన్ని పురస్కరించుకుని గత ఏడాది డిసెంబర్ 19న మర్ముగోవా తన తొలి సముద్రయానం చేసింది. డిసెంబర్ 18న గోవా విమోచన దినోత్సవం సందర్భంగా దీన్ని ప్రారంభించారు. ఈ ఓడ పొడవు 163 మీటర్లు, వెడల్పు 17 మీటర్లు, 7,400 టన్నుల బరువు కలిగి ఉన్నది.యుద్ధనౌక మర్ముగోవాలో బ్రహ్మోస్, బరాక్-8 వంటి క్షిపణులు ఉన్నాయి. నాలుగు గ్యాస్ టర్బైన్ల సాయంతో ఇది 30 నాట్స్ కంటే ఎక్కువ వేగాన్ని సాధించగలదు. అణు, జీవ. రసాయన యుద్ధంలో పాల్గొనడానికి సిద్ధంగా ఉండేలా దీనిని తయారుచేశారు. ప్రాజెక్ట్ 15 బీ కింద నిర్మించిన క్షిపణి విధ్వంసక యంత్రాల నాణ్యత అమెరికా, ఐరోపా నౌకానిర్మాణదారులతో ఈ నౌక పోటీ పడుతుండటం విశేషం.

# జివిఎంసిలో "స్పందన"కు 62 వినతులు



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): జివిఎంసి ప్రధాన కార్యాలయంలో మీటింగ్ హాలు నందు "స్పందన" కార్యక్రమంను జివిఎంసి కమిషనర్ పి రాజాబాబు నిర్వహించారు.

**"స్పందన" కార్యక్రమంలో స్వీకరించిన 62 ఫిర్యాదులు:** "స్పందన" కార్యక్రమంలో ప్రజల నుండి నేరుగా స్వీకరించిన ఫిర్యాదులు ఒకటవ జోనుకు 3, రెండవ జోనుకు 9, మూడవ జోనుకు 15, నాలుగవ జోనుకు 7, అయిదవ జోనుకు 10, ఆరవ జోనుకు 9, ఎనిమిదవ జోనుకు 6, మెయిన్ ఆఫీసునకు 3, మొత్తము 62 ఫిర్యాదులు వచ్చాయి. వీటిలో పరిపాలనా, అక్కౌంట్స్ & హార్టికల్చర్ విభాగానికి 2, రెవెన్యూకు 12, ప్రజారోగ్యానికి 3, టౌన్ ప్లానింగ్ కు 24, ఇంజినీరింగ్ కు 11, యుసిడికి 10 ఫిర్యాదులు వచ్చాయి. వాటిని పరిశీలించి ఈ ఫిర్యాదులను 03 రోజులలో పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని కమిషనర్ అధికారులను ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్లు వై. శ్రీనివాస రావు, డాక్టర్ వి. సన్యాసి రావు, ప్రధాన ఇంజినీరు రవికృష్ణ రాజు, ప్రధాన వైద్యాధికారి డాక్టర్ కెఎస్ఎల్జి శాస్త్రి, ఎగ్జామినర్ ఆఫ్ అక్కౌంట్స్ వాసుదేవ రెడ్డి, సెక్రెటరి పి. నల్లనయ్య, డిడి(హార్టికల్చర్) ఎం. దామోదర రావు, రీజనల్ ఫైర్ ఆఫీసర్ నిరంజన్ రెడ్డి, డిఇఓ శ్రీనివాస్, ఎఫ్.ఎ & ఎ.ఓ మల్లికాంబ, డిసి(రెవెన్యూ) ఫణీరాం, డిపిఓ చంద్రిక, పర్యవేక్షక ఇంజినీర్లు, కార్యనిర్వాహక ఇంజినీర్లు, టౌన్ ప్లానింగ్, యుసిడి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# స్పందనకు 269 అర్జీలు



కాకినాడ, (విశాఖ సమాచారమ్): రాష్ట్ర ప్రభుత్వం స్పందన కార్యక్రమానికి అత్యంత ప్రాధాన్యమిస్తోందని.. ఈ కార్యక్రమానికి వచ్చే ప్రతి అర్జీని క్షుణ్ణంగా పరిశీలించి, నిర్దిష్ట గడువులోగా పరిష్కరించాలని కాకినాడ జిల్లా కలెక్టర్ డాక్టర్ కృతికా శుక్లా.. అధికారులను ఆదేశించారు. సోమవారం కాకినాడ కలెక్టర్ కార్యాలయ స్పందన సమావేశ మందిరంలో జిల్లాస్థాయి స్పందన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా, జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ, డీఆర్వో కె. శ్రీధర్ రెడ్డి, జెడ్పీ సీఈవో ఎన్.వి.వి. సత్యనారాయణ, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ డీఎస్ సునీతలతో కలిసి ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు, పౌర సరఫరా సేవలు, నవరత్నాలు-పేదలందరికీ ఇళ్లు పథకం కింద పట్టాల పంపిణీ, ఇళ్ల మంజూరు, పెన్షన్లు, సర్వే, ఉపాధి అవకాశాలు తదితరాలకు సంబంధించి మొత్తం 269 అర్జీలు వచ్చాయి. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ స్పందన కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తోందని.. ఈ కార్యక్రమానికి వచ్చే ప్రతి అర్జీని నిశితంగా పరిశీలించి నాణ్యమైన, సంతృప్తికరమైన పరిష్కారం చూపాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు , కలెక్టరేట్ సెక్షన్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్యంపై దృష్టి సారించాలి: కలెక్టర్ కృతికా శుక్లా ప్రభుత్వ అధికారులు, సిబ్బంది ఆరోగ్యంపై దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ కృతికా శుక్లా సూచించారు. శారీరక, మానసిక ఆరోగ్యాన్ని పెంపొందించుకునేందుకు ఆరోగ్యకర జీవనశైలిని అలవర్చుకోవాలన్నారు. సోమవారం స్పందన కార్యక్రమం సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక శిబిరాన్ని ఏర్పాటు చేశారు. జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా, ఇతర జిల్లా అధికారుల నుంచి రక్త నమూనాలను సేకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నిత్యజీవితంలో ఎదురయ్యే ఒత్తిడిని ఎదుర్కొంటూ సమర్థవంతంగా విధులు నిర్వహించే క్రమంలో నిర్లక్ష్యం చేయకుండా ఆరోగ్యంపై ప్రతి ఒక్కరు దృష్టిసారించాలని కలెక్టర్ సూచించారు.

# రెడ్‌క్రాస్ నేతృత్వంలో 63 మంది క్షయ రోగులకు పౌష్టికాహారం పంపిణీ



విజయనగరం: నగరంలోని 63 మంది క్షయవ్యాధి గ్రస్తులకు ఆరు నెలలపాటు పౌష్టికాహారం సరఫరాకు ఇద్దరు దాతలు ముందుకు వచ్చారు. రెడ్‌క్రాస్ నేతృత్వంలో ఒక్కో రోగికి ఆరు నెలలపాటు దాతల సహకారంతో పౌష్టికాహారం అందించే కార్యక్రమాన్ని సోమవారం రెడ్ క్రాస్ సొసైటీ ఆవరణలో రెడ్‌క్రాస్ జిల్లా ఛైర్మన్ కె.ఆర్.డి.ప్రసాదరావు, జిల్లా క్షయ నియంత్రణ అధికారి డా.జె.రామేశ్వరి ప్రభు ప్రారంభించారు. నగరానికి చెందిన ఎన్.సి.ఎస్.ఛారిటబుల్ ట్రస్టు తరపున నారాయణం శ్రీనివాస్, మరో ప్రముఖుడు మేకా కాశీవిశ్వేశ్వరుడు 63 మంది రోగులకు ఒక్కో రోగికి నెలకు రూ.700 వంతున ఆరు నెలల కాలానికి రూ.4200 పౌష్టికాహారం సరఫరాకు ఆర్థిక సహాయం అందిస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం చేపట్టిన నిక్షయ కార్యక్రమం కింద క్షయ రోగులకు కార్పొరేట్ సంస్థలు, స్వచ్ఛంద సంస్థల సహకారంతో పౌష్టికాహారం సరఫరా చేసే కార్యక్రమాన్ని చేపట్టామని జిల్లా క్షయవ్యాధి నియంత్రణ అధికారి డా.రామేశ్వరి ప్రభు వెల్లడించారు. క్షయ రోగులు సకాలంలో క్రమం తప్పకుండా వైద్యులు సూచించిన రీతిలో మందులు తీసుకోవడంతోపాటు పౌష్టికాహారం తీసుకోవడం ద్వారా ఈ వ్యాధిని నిర్మూలించడం సాధ్యమవుతుందన్నారు. దేశంలో 2025 నాటికి క్షయవ్యాధిని నిర్మూలించే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం ప్రధానమంత్రి టి.బి.ముక్త్ అభియాన్ ప్రారంభించిందన్నారు. టిబి రోగులకు పౌష్టికాహారం సరఫరాకు ఎందరో దాతలు సహృదయంతో ముందుకు వస్తున్నారని, టిబి రోగులు వారికి లభిస్తున్న సహకారంతో ఈ వ్యాధి నుంచి విముక్తి పొందే ప్రయత్నం చేయాలన్నారు.

టిబి రోగులకు సహాయ పడేందుకు పలువురు ఉపాధ్యాయులు, ఉద్యోగులు కూడా స్వచ్ఛందంగా ముందుకు వస్తున్నారని రెడ్‌క్రాస్ జిల్లా ఛైర్మన్ కె.ఆర్.డి.ప్రసాదరావు చెప్పారు. పౌష్టికాహార కిట్‌లో 3 కిలోల రాగి పౌడర్, ఒకటిన్నర కిలోల కందిపప్పు, 1 కిలో శనగపలుకులు, అరలీటరు వంటనూనె అందజేస్తున్నట్టు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో దాతలు మేకా కాశీ విశ్వేశ్వరుడు, ఎన్.సి.ఎస్.ట్రస్టు ప్రతినిధి నారాయణం సీతారామయ్య, సమాచార పౌరసంబంధాల అధికారి డి.రమేష్, రెడ్ క్రాస్ కార్యదర్శి కె.సత్యం, కోశాధికారి టి.రామారావు, రెడ్ క్రాస్ శాశ్వత సభ్యులు శంకరరావు, రెడ్ క్రాస్, క్షయ నిర్మూలన సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రైతులపై భారం మోపే జంబ్లింగ్ విధానం దేనికి?

పార్వతీపురం, (విశాఖ సమాచారమ్): స్థానిక కలెక్టర్ కార్యాలయంలో జిల్లా జాయింట్ కలెక్టర్ ని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బుడితి అప్పలనాయుడు తో కూడిన ప్రతినిధి బృందం కలియడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లాలో రైతులు ఎదుర్కొంటున్న దీన స్థితులను జాయింట్ కలెక్టర్ దృష్టిలో పెట్టడం జరిగింది.ఈ సందర్భంగ జాయింట్ కలెక్టర్ గారి దృష్టికి జిల్లాలో రైతులు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలైనా జంబ్లింగ్ విధానం, క్వింట ధాన్యానికి ఐదు కేజీల ధాన్యం అదనంగా దోపిడీ చేస్తున్న రైస్ మిల్లుల వైనాన్ని తెలియజేయడం జరిగింది. అన్ని గ్రామాల్లో రైతులు ఈ సమస్యను ప్రధానంగా ఎదుర్కొంటున్నారని విషయాన్ని చెప్తే ఏ ఆర్ బి కే కేంద్రంలో దోపిడీ జరుగుతుందో చెప్పండి అని జిల్లా జాయింట్ కలెక్టర్ ప్రశ్నించడం సరైనది కాదు. జిల్లాలో రైతులు తప్పని పరిస్థితుల్లో అమ్ముకుందామంటే రైస్ మిల్లర్లు చెప్పినట్లు ఐదు కేజీలు అదనంగా దాన్ని ఇస్తేనే మిల్లు దగ్గర ధాన్యం దిగుతున్నాయి లేకపోతే రైతుని ఇబ్బందులు పాలు చేయడం జరుగుతుంది వాస్తవ విషయాలు తెలుస్తాయి అని జిల్లా జాయింట్ కలెక్టర్ కి సంఘం నాయకులు వివరించడం జరిగింది. ఐదు కేజీలు దోపిడి జరుగుతుందన్నేది వాస్తవము కాదువిచారణ జరిపిస్తే తెలుస్తుందని అన్నారు. రైతులకు దోపిడీ చేయడానికి సిద్ధమైతే అధికారుల దృష్టికి వచ్చినప్పుడు దాన్ని నిరోధించాల్సిన బాధ్యత ఉంది కానీ వాటి మీద దృష్టి పెట్టకుండా ఎవర్నో ఒకరునీ బలి చేసేస్తాం అనే విధానం సరికాదన్నారు.కావున దీనిపై తక్షణమే విచారణ జరిపించాలని మరోసారి సంఘం తరఫున గౌరవ జాయింట్ కలెక్టర్ కి విజ్ఞప్తి చేస్తున్నావు. ఇది జరగకపోతే రైతులు ఆగ్రహానికి గురికాక తప్పదని దానికి ఎవరు బాధ్యత వహిస్తారు అని అన్నారు. విచారణ జరిపితే వాస్తవ విషయాలు బయట పడతాయని తెలపడం జరిగింది. జిల్లాలో రైస్ మిల్లర్ల దోపిడీ వల్ల సుమారు 200 కోట్లు రూపాయలు వరకు రైతులు కోల్పోవాల్సి వస్తుందని వస్తుందని ఆయువేదన వ్యక్తం చేశారు.పార్వతీపురం మన్యం జిల్లా లాంటి చిన్న జిల్లాలోనే ఇంత భారీ ఎత్తున రైతు మిల్లర్ల దోపిడీకి గురవుతూ ఉంటే మరి ప్రభుత్వం ఏం చేస్తున్నట్టు? ప్రజాప్రతినిధులు ఎక్కడున్నట్లు ఆయన ప్రశ్నించారు. తక్షణమే కలుగజేసుకోకపోతే రైతును మిల్లర్ల దోపిడీ పై ఉద్యమం తప్పదని ఆయన తెలిపారు . రైతులు కావాల్సిన గోనెసంచులు వారు చెప్పిన లెక్క ప్రకారం 48 లక్షలు కావాలి. నా మాత్రంగానే సమకూర్చి చేతులు దులుపుకోవడం సరికాదన్నారు.దీనిపై తక్షణమే అధికార యంత్రం దృష్టి పెట్టాలని కోరారు రైతులు నూర్పులు చేసి అమ్ముకోవడానికి సిద్ధంగా ఉండడం వల్ల కావలసినన్ని వాహనాలను సంకోచాలని విజ్ఞప్తి చేశారు. వివిధ సంఘాల ప్రతినిధులు తోట జీవన, గరుగుబిల్లి సూరయ్య ఉన్నారు.

## 24న జెడ్పీ బడ్జెట్ సమావేశం

విజయనగరం: జిల్లా ప్రజాపరిషత్, విజయనగరం కు సంబంధించి బడ్జెట్ సమావేశం డిసెంబరు 24వ తేదీ ఉదయం 10.30 గంటలకు జరుగుతుందని సి.ఇ.ఓ. డా.ఎం.అశోక్ కుమార్ వెల్లడించారు. 2023-24 సంవత్సరానికి అంచనా బడ్జెట్ ఆమోదించడంతోపాటు, 2022-23 సంవత్సరానికి సబంధించి సవరణ బడ్జెట్ ఆమోదం కోసం ఈ సమావేశం నిర్వహించడం జరుగుతోందన్నారు. దీనితోపాటు 1వ స్థాయీ సంఘ సమావేశం కూడా నిర్వహిస్తున్నట్టు పేర్కొన్నారు.

## సి.ఎస్.ఐ. చర్చిలో 21న క్రిస్మస్ వేడుకలు

విజయనగరం: నగరంలోని కంటోన్మెంట్ ప్రాంతంలో వున్న సి.ఎస్.ఐ. చర్చిలో క్రిస్మస్ వేడుకలు నిర్వహిస్తున్నట్టు జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి టి.చంద్రశేఖర్ తెలిపారు. ఈ సందర్భంగా క్రిస్టియన్ మైనారిటీలకు బుధవారం సాయంత్రం 6 గంటలకు హైటీ ని ఏర్పాటు చేశామన్నారు. జిల్లాకు చెందిన ప్రజాప్రతినిధులు, జిల్లా కలెక్టర్ శ్రీమతి సూర్యకుమారి, క్రైస్తవ మతపెద్దలు ఈ కార్యక్రమంలో పాల్గొంటారని వెల్లడించారు.



## కామన్వెల్త్ గోల్డ్ మెడలిస్ట్ అనిల్ కుమార్ కి కలెక్టర్ అభినందనలు



**విజయనగరం:** ఇటీవల న్యూజిలాండ్ లో జరిగిన కామన్వెల్త్ క్రీడల్లో అత్యంత ప్రతిభ కనబరిచి నాలుగు బంగారు పథకాలు సాధించిన బోధంకి అనిల్ కుమార్ ను జిల్లా కలెక్టర్ ఎ. సూర్యకుమారి, జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్ అభినందించారు. ఇలాంటి విజయాలు భవిష్యత్తులో మరిన్ని అందుకోవాలని శుభాకాంక్షలు తెలిపారు. అనిల్ కుమార్ నవంబరు నుంచి డిసెంబర్ వరకు న్యూజిలాండ్ లో జరిగిన క్రీడల్లో భారతదేశం తరఫున పాల్గొని పవర్ లిఫ్టింగ్ పోటీల్లో 83 కేజీల విభాగంలో నాలుగు బంగారు పథకాలు సాధించాడు. సోమవారం స్పందన కార్యక్రమంలో అనిల్ కుమార్, కలెక్టర్, జాయింట్ కలెక్టర్లు, ఇతర అధికారులను మార్యదపూర్వకంగా కలిశాడు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సూర్యకుమారి, జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్ దుశ్శాలువా కప్పి సత్కరించారు. జిల్లా స్థాయి అధికారులందరూ లేచి నిల్చొని అనిల్ కుమార్ కు చప్పట్లతో అభినందనలు తెలిపారు.

## ఎమ్మెల్యే జోగారావు సారథ్యంలో ఘనంగా సీఎం జన్మదినోత్సవ సంబరాలు

**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, క్రీడా కారులు, విద్యార్థులు సమక్షంలో నియోజకవర్గ స్థాయి క్రీడా పోటీలను ఎమ్మెల్యే అలజంగి జోగారావు కబ్బడ్డీ, వాలీబాల్, బ్యాట్మెమెంట్స్ పోటీలను ఘనంగా ప్రారభం చేసారు.క్రీడాకారులతో పాటు ఆయా పోటీలలో పాల్గొని వారినీ ఉత్సాహపరిచిన ఎమ్మెల్యే అలజంగి జోగారావు సాయంత్రం 3 గంటలకు జూనియర్ కళాశాల మైదానంలో పెద్ద యెత్తున రగవల్లికలు పోటీలు నిర్వహించారు. పార్వతీపురం అర్బన్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్య మంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి 50వ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని పార్వతీపురం నియోజకవర్గ కేంద్రంలో నేటి నుంచి మూడు రోజులపాటు క్రీడా, సాంస్కృతిక, సేవా కార్యక్రమాలు పెద్ద ఎత్తున నిర్వహించడం జరుగుతుందని అందులో భాగంగా సోమవారం నాడు ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణంలో నియోజకవర్గ స్థాయి కబడి వాలీబాల్ బ్యాట్మెంటన్ క్రీడా పోటీలను ఘనంగా ప్రారంభించడం జరిగినదని అలానే ఈరోజు సాయంత్రం నాలుగు గంటలకు ఇదే ప్రాంగణంలో మహిళలలు అందరి భాగస్వామ్యంతో రంగవల్లికల కార్యక్రమం కూడా పెద్ద ఎత్తున నిర్వహించడం జరుగుతుందని పోటీలను ప్రారంభించిన ఎమ్మెల్యే అలజంగి జోగారావు తెలియపరిచారు. ఈ పోటీలలో గెలుపొందిన వారికి ప్రథమ బహుమతిగా 10,000 రూపాయలను రెండవ బహుమతిగా 5000 రూపాయలను మూడవ బహుమతిగా 3000 వేల రూపాయలను ప్రదానం చేయడం జరుగుతుందని ఎమ్మెల్యే తెలిపారు.క్రీడా పోటీలు ప్రారంభ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన ఎమ్మెల్యే ఇతర ప్రజాప్రతిని అందరికీ వ్యాయామ ఉపాధ్యాయులు ఘనంగా స్వాగతం పలికి కార్యక్రమం ప్రారంభించడం జరిగినది. కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రములో అత్యుత్తమ పరిపాలనను కొనసాగిస్తున్న యువకులు దర్శనికులు ఎంతోమందికి స్ఫూర్తినిచ్చే యువ నాయకులు వైయస్ జగన్మోహన్ రెడ్డి 50వ జన్మదినోత్సవాన్ని ఈరోజు ఇంత ఘనంగా మనందరి మధ్య నిర్వహించుకోవడం చాలా సంతోషదాయకమని అందులో భాగంగా ఈరోజు నిర్వహిస్తున్న క్రీడ పోటీల వలన విద్యార్థులు, క్రీడాకారుల్లో నూతన ఉత్సాహం పెంపొందించడంతో పాటుగా వారిలో మానసిక వికాసం, శారీరక ఉల్లాసం కల్పించడానికి ఈ క్రీడలు ఎంతగానో దోహదపడతాయని ఎమ్మెల్యే తెలుపుతూ నియోజకవర్గ స్థాయి క్రీడా పోటీలలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి శు



భాకాంక్షలు తెలియజేస్తూ ఈ పోటీలలో తమ యొక్క ప్రతిభను కనపరిచి ప్రతి ఒక్క కీరకారుడు తన యొక్క క్రీడా స్ఫూర్తిని చాటుకొని విజేతలుగా నిలిచేందుకు కురిచేస్తారని తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే గారు ప్రజా ప్రతినిధులు, నాయకులు మరియు క్రీడాకారులతో కలిసి ఆయా క్రీడలలో పాల్గొని వారితో కాసేపు ఆటలు ఆడి వారందరిని ఉత్సాహపరచడం జరిగినది.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గారితో పాటు మున్సిపల్ చైర్ పర్సన్ బోను గౌరేశ్వరి, వైస్ చైర్ పర్సన్ కొండపల్లి రుక్మిణి, పార్టీ పట్టణ అధ్యక్షులు కొండపల్లి బాలకృష్ణ, పార్టీ ఫ్లోర్ లీడర్ మంత్రి రవికుమార్, పార్వతీపురం ఎంపీపీ మజ్జి శోభారాణి, వైస్ ఎంపీపీ సిద్ధ జగన్నాథ రావు, మండల పార్టీ అధ్యక్షులు భూమ్మి రమేష్, స్థానిక కౌన్సిలర్ సభ్యులు చీకటి అనురాధ, సంఘంరెడ్డి లక్ష్మీపార్వతి లతో మిగతా వార్డుల కౌన్సిలర్ సభ్యులు, కోఆప్షన్ సభ్యులు అలానే పార్వతీపురం మండలం పరిధిలో గల వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, మండల వైసిపి సీనియర్ నాయకులు, స్టేట్ డైరెక్టర్లు, కార్యకర్తలు, నియోజకవర్గ స్థాయి క్రీడాకారులు, అభిమానులు, స్థానిక వైసీపీ కుటుంబీకులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఆపరేషన్ తెలంగాణ.. మోడీ-షా..

**న్యూఢిల్లీ:** గుజరాత్ లో గెలిచిన సమరోత్సాహంతో ఉన్న ప్రధాని మోడీ-షాలు ఇప్పుడు దక్షిణాదిలో తమకు గెలుపు అవకాశాలు ఉన్న తెలంగాణపై ఫుల్ ఫోకస్ పెట్టారు. రెండు సార్లు గెలిచిన వ్యతిరేక టీఆర్ఎస్ పై.. ఇక కాంగ్రెస్ లో అంతర్గత కుమ్ములాటలతో సతమతమవుతుండడంతో ఇదే అదునుగా తెలంగాణను గెలుచుకోవాలని బీజేపీ అధిష్టానం ప్లాన్ రంగం సిద్ధం చేస్తోంది.తెలంగాణలో అసెంబ్లీ ఎన్నికలకు సరిగ్గా ఏడాది మాత్రమే టైం ఉండడంతో తెలంగాణలో పార్టీ విస్తరణ.. వచ్చే ఎన్నికల్లో గెలుపు లక్ష్యంగా బీజేపీ అధినాయకత్వం ఫోకస్ చేసింది. ప్రధాని మోడీ-హెూంమంత్రి అమిత్ షా ఇప్పటికే 'ఆపరేషన్ తెలంగాణ' మొదలుపెట్టారు. ఆపరేషన్ ఆకర్ష్ కు పార్టీ తెరతీస్తోంది. కాంగ్రెస్ అసంతృప్త నేతలకు గాలం వేస్తున్నారు.తెలంగాణ బీజేపీ నుంచి మరొకరికి కేంద్ర కేబినెట్ లోకి



తీసుకోవాలని నిర్ణయించారు. ఇద్దరి పేర్లు ప్రముఖంగా వినిపిస్తున్నాయి. తెలంగాణలో రాజకీయంగా దూకుడుగా వెళ్లాలని నిర్ణయించారు. వచ్చే తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో కేసీఆర్ ఓటమే లక్ష్యంగా బీజేపీ హైకమాండ్ పావులు కదుపుతోంది. అందులో భాగంగా పార్టీ బలోపేతం ఇతర పార్టీల నుంచి చేరికలకు నిర్ణయించింది. ఇప్పటికే రాష్ట్ర స్థాయిలో నియోజకవర్గాల వారీగా సమాచారం సేకరించింది. కాంగ్రెస్ లో నెలకొన్న పరిస్థితులను తమకు అనుకూలంగా మలుచుకోవాలని భావిస్తోంది. కొందరు కాంగ్రెస్ సీనియర్లను బీజేపీలోకి తీసుకొచ్చే ప్రణాళికను వేగవంతం చేస్తోంది.తాజాగా కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి డీకే అరుణ లాంటి నేతలు కాంగ్రెస్ నేతలను బీజేపీలోకి రావాలంటూ ఓపెన్ ఆఫర్ లు ప్రకటించారు. స్వయంగా ఆహ్వానిస్తున్నారు. ఇక కేసీఆర్ లక్ష్యంగా ఈటల రాజేందర్ ను రంగంలోకి దించి టీఆర్ఎస్ నేతలను లాగే పనిని అప్పగించారు. వీరంతా కూడా టీఆర్ఎస్ కాంగ్రెస్ టార్గెట్ గా రాష్ట్ర స్థాయిలోనే కాకుండా నియోజకవర్గ స్థాయిలోనూ ఇతర పార్టీల నుంచి వచ్చేవారిని గుర్తించాలని టాస్క్ డిసైడ్ చేశారు. వచ్చే రోజుల్లో బీజేపీలో చేరికలు పెద్దసంఖ్యలో ఉంటాయని చెబుతున్నారు. ఈ క్రమంలోనే కేబినెట్ విస్తరణ చేసి తెలంగాణ బీజేపీ నుంచి మరో బీసీ నేతకు కేంద్ర కేబినెట్ లో అవకాశం ఇవ్వాలని నిర్ణయించినట్టుగా తెలుస్తోంది. బీసీ నేతకే పదవి ఇవ్వాలనేది ప్రదాని మోడీ-అమిత్ షా ఆలోచనగా ముఖ్య నేతలు చెబుతున్నారు.

## వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి జన్మదినోత్సవాలు

**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** స్థానిక ఎన్టీఆర్ మార్కెట్ యార్డులో ఈనెల 21న రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదినంసందర్భంగావ్యవసాయ మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో జన్మదిన కార్యక్రమాలు ఘనంగా నిర్వహించినట్టు వ్యవసాయ మార్కెట్ కమిటీ అధ్యక్షులు పలకా యశోదరవి తెలిపారు.ఉపాధ్యక్షులు, డైరెక్టర్లు, ఆధ్వర్యంలో జన్మదిన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆమె తెలియజేశారు, మంగళవారం మార్కెట్ యార్డ్ నందు రాష్ట్ర పరిశ్రమలు, ఐటీ శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ చే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి జన్మదిన కార్యక్రమాలు నిర్వహించబడతాయి, యార్డ్ లో ఉన్న మహాత్మా గాంధీ విగ్రహం నుండి ప్రధాన కార్యాలయం వరకు మొక్కలు నాటే కార్యక్రమం చేపడతామన్నారు యార్డ్ నందు లైసెన్స్ పొందిన 222 మంది కొలగార్లకు ,కలాసీలకు కు రెండు జతలు వంతున కాకీ యూనిఫారం, పలకా ఎడ్యుకేషన్ ట్రస్ట్, కర్రి రమేష్ చారిటబుల్ ట్రస్ట్ సౌజన్యంతో ఒక్కొక్కరికి రెండు జతలు యూనిఫారం పంపిణీ చేస్తామన్నారు .మార్కెట్ యార్డ్ నందు పనిచేస్తున్న 100 మంది మహిళలకు చీరల పంపిణీ చేపడుతుందని ఆమె తెలియజేశారు.

## రాష్ట్రస్థాయి యోగ పోటీలకు చోడవరం 9 మంది విద్యార్థులు ఎంపిక



**చోడవరం, (విశాఖ సమాచారమ్):** ఆంధ్రప్రదేశ్ స్పోర్ట్స్ అథారిటీ ఆధ్వర్యంలో ఉమ్మడి జిల్లా విశాఖపట్నం లో జరిగిన యోగ పోటీలలో చోడవరం పతంజలి యోగ శిక్షణ కేంద్రం యోగ గురువు పుల్లేటి సతీష్ వద్ద యోగ విద్యను అభ్యసిస్తున్న 8 నుండి 12 సంవత్సరాలు బాలుర విభాగంలో జి. హేమంత్ శ్రీను 1st ప్లేస్ బి. చరణ్ 2nd ప్లేస్ పి. హరీష్ 3rd ప్లేస్ 12 నుండి 14 సంవత్సరాల బాలురు విభాగంలో పి. క్రాంతి సాగర్ 1st ప్లేస్ వి. పూర్ణచంద్రరావు 2nd ప్లేస్ ఏ. హేమంత్ కుమార్ 3rd ప్లేస్ 12 నుండి 14 సంవత్సరాల బాలికల విభాగంలో పి. వెన్నెల శ్రీ 1st ప్లేస్ 14 నుండి 17 సంవత్సరాల బాలురు విభాగం లో పి. పవన్ కుమార్ 1st ప్లేస్ ఏ.జయరామ్ చరణ్ 2nd ప్లేస్ విజయం సాధించి ఈనెల 25 తిరుపతిలో జరగబోయే రాష్ట్ర యోగ పోటీలకు అనకాపల్లి జిల్లా చోడవరం నుండి 9 మంది విద్యార్థులు ఎంపికైనట్లు యోగ గురువు పుల్లేటి సతీష్ తెలిపారు.

ఈ యోగ క్రీడాకారులను పతంజలి యోగ శిక్షణ కేంద్ర చైర్మన్ పసుమర్తి అశోక్ అడ్వకేట్ శ్రీనివాసరావు ఓరుగంటి రాంబాబు ఉషోదయ విద్యాసంస్థల చైర్మన్ జెర్రిపోతుల రమణాజీ యోగా టీచర్స్ భోగవిల్లి గణేష్ కొట్టాపు హరి కిరణ్ పసుమర్తి నానాజీ రవితేజ యోగ కేంద్రం సభ్యులు మరియు చోడవరం ప్రముఖులు ప్రజలు అభినందించారు.

## రూ. 150 కోట్లతో పర్యాటక ప్రాంతాల అభివృద్ధి



**చింతపల్లి, (విశాఖ సమాచారమ్):** పర్యాటక ప్రాంతాలను రూ. 100 నుండి 150 కోట్లతో గండికోట, అరకువ్యాలీ, పాడేరు, లంబసింగి తదితర పర్యాటక ప్రాంతాలను అభివృద్ధి చేస్తామని పర్యాటక శాఖ, సాంస్కృతిక, యువజనాభివృద్ధి శాఖల మంత్రి ఆర్. కె. రోజా అన్నారు. చింతపల్లి మండలం లంబసింగి వద్ద ఆంధ్ర ప్రదేశ్ పర్యాటకాభివృద్ధి సంస్థ రూ. 3 కోట్ల వ్యయంతో నిర్మించిన హరితా రిసార్ట్సును ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా పాడేరు శాసన సభ్యురాలు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి అధ్యక్షతన జరిగిన సమావేశంలో మాట్లాడుతూ ఎన్ని అడ్డంకులు ఎదురైనా జగనన్న విశాఖను పరిపాలనా రాజధానిగానే కాదు, విశాఖ పరిసర ప్రాంతాలను, ఏజెన్సీని పర్యాటక రాజధానిగా అభివృద్ధి చేస్తామన్నారు. అరకువ్యాలీ, కొత్తపల్లి, తాజంగి, వంజంగి ప్రాంతాలను పర్యాటకులను ఆకర్షించే విధంగా అభివృద్ధి చేస్తామన్నారు. పర్యాటక పరంగా ఆంధ్ర ప్రదేశ్ దేశంలోనే మూడవ స్థానాన్ని ఆక్రమించిందన్నారు. 9 కోట్ల 30 లక్షల మంది పర్యటించారని అన్నారు. ఆంధ్రా కాశ్మీర్ లంబసింగిలో ఎపిటీడిసి ఆధ్వర్యంలో ఇప్పటి వరకు నాలుగు రిసార్ట్లు ఉన్నాయని ఇప్పుడు మరో 11 రిసార్ట్ లను ప్రారంభించామన్నారు. 1991లో చామంతి సినిమాలో పాట చిత్రీకరణకు ఈ ప్రాంతానికి వచ్చానని, ఇప్పటికి అనేక సార్లు ఏజెన్సీలో అనేక చిత్రాలలో నటించేందుకు మన్య ప్రాంతంలో పర్యటించడం జరిగిందన్నారు. నేడు మంత్రిగా ఈ ప్రాంతంలో పర్యాటక అభివృద్ధిని పరవళ్ళు తొక్కించేందుకు ఏపీ టూరిజం ద్వారా మూడు కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించిన హరిత హిల్ రిసార్ట్ ను తన చేతుల మీదుగా ప్రారంభించడం అదృష్టంగా భావిస్తున్నానన్నారు. మన్య ప్రాంత ఆరాధ్య దైవం మోద కొండమ్మ అమ్మవారిని దర్శించు కోవడానికి ప్రతి ఏటా వస్తుండడం వరంగా భావిస్తున్నానన్నారు. ఏజెన్సీలో టూరిజం సర్క్యూట్ ఏర్పాటు చేసి పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేస్తామన్నారు.

సభాధ్యక్షులు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి మాట్లాడుతూ ప్రకృతి సౌందర్యంతో ఆంధ్రా కశ్మీర్ లంబసింగి, పర్యాటకులను విశేషంగా ఆకర్షిస్తోందని చెప్పారు. స్వదేశీ సందర్శన్లో లంబసింగి, తాజంగి, చెరువులవేనం, కొత్తపల్లి జలపాతం, అరకు వ్యాలీ పర్యాటక ప్రాంతాలను అభివృద్ధి చేసి యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలన్నారు. ఏజెన్సీలో 1/70 చట్టం అమలులో ఉన్నందున పరిశ్రమలు రావని, పర్యాటక ప్రాంతాలను అభివృద్ధి చేస్తే ఉపాధి అవకాశాలు మెరుగు పడతాయన్నారు. టూరిజం ప్యాకేజి, టూరిజం సర్క్యూట్ ఏర్పాటు చేయాలని మంత్రిని కోరారు.అరకు పార్లమెంటు సభ్యురాలు గొడ్డేటి మాధవి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ నిధులతో ఏజెన్సీలోని పర్యాటక ప్రాంతాలను అభివృద్ధి చేయాలన్నారు. ఏజెన్సీలో పుట్టడం అదృష్టమన్నారు. ఏజెన్సీలో పచ్చని ప్రకృతి, స్వచ్ఛమైన గాలి, ప్రశాంత వాతావరణం ఉంటాయన్నారు. ఎపిటిడిసి చైర్మన్ వర ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ ఆంధ్ర ప్రదేశ్ ను పర్యాటక రంగానికి చిరునామాగా అభివృద్ధి చేయాలని ముఖ్యమంత్రి వై ఎస్ జగన్మోహన్ రెడ్డి తపిస్తున్నారు అన్నారు. గతంలో ఆగిపోయిన ప్రాజెక్టులను పూర్తి చేసి పర్యాటక ప్రదేశాల అభివృద్ధి కి తమను ముఖ్యమంత్రి ఆదేశించారు అన్నారు. ఏజెన్సీలోని పర్యాటక ప్రాంతాలను ఆరు నెలలలో సుందరంగా తీర్చిదిద్దుతామన్నారు. ముందుగా రూ. 3కోట్లతో నిర్మించిన లంబసింగి రిసార్టులను మంత్రి ప్రారంభించారు. స్థానిక గిరిజన దింసా కళాకారులతో కలిసి ఆమె దింసా నృత్యం చేసి సందడి చేసారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ అధ్యక్షురాలు జల్లిపల్లి సుభద్ర, ఎం ఎల్ సీ వరుదు కల్యాణి, సబ్ కలెక్టర్ వి. అభిషేక్, జిసిసి చైర్ పర్సన్ శోభ స్వాతి రాణి, యంపిపి కె. అనూషాదేవి, జెడ్పిటిసి బాలయ్య, సర్పంచ్ కె. శాంతి కుమారి, ఎంపీటీసీ సభ్యురాలు రావుల నాగమణి, ఏపీ టూరిజం ప్రాజెక్టు డివిజనల్ మేనేజర్ హరిత, ఈ డి. మల్ రెడ్డి, సీ ఈ మూర్తి, ఈ ఈ కె.రమణ, ఆపరేషన్స్ ఈడి గోవిందరావు, ఎపిటిడిసి డైరెక్టర్లు ఆర్. రేవతి, కె. శ్రీలక్ష్మి, ఆర్. శ్రీనివాస రావు, తదితరులు పాల్గొన్నారు.

## కొల్లు రవీంద్రను సత్కరించిన సురేంద్ర, శ్రీనివాసరావు



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** మంగళగిరి కేంద్ర తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో రాష్ట్ర బీసీ రిజర్వేషన్ అధ్యక్షులు, మాజీ మంత్రివర్యులు కొల్లు రవీంద్రను పలువురు బిసి నాయకులు ఘనంగా సత్కరించారు. రాష్ట్ర బీసీ రిజర్వేషన్ అధ్యక్షుడు కొల్లు రవీంద్ర అధ్యక్షతన రాష్ట్ర బీసీ విభాగం సర్వసభ్య సమావేశము సోమవారం జరిగింది.ఈ సమావేశంలో 6 గంటలపాటు వైయస్సార్ ప్రభుత్వం బీసీలకు చేస్తున్న అన్యాయాలపై రక్షించారు. తెలుగుదేశం పార్టీ మళ్లీ అధికారంలో కి వస్తే బీసీ ల అందరికీ న్యాయం జరుగుతుందని నారా చంద్రబాబునాయుడు ని మళ్లీ ముఖ్యమంత్రిగా చూడడానికి రాష్ట్రంలో ఉన్న బీసీ నాయకులు అందరూ ప్రజల వద్దకు వెళ్లి గత తెలుగుదేశం పార్టీలో బీసీలకు ఆదరణ పథకం ద్వారా ఎంతోమంది కులవృత్తులకు సహాయం అందించారని, బీసీ సబ్ ప్లాన్ పెట్టి అందరికీ న్యాయం జరిగేలాగా కృషి చేశారని, విదేశీ విద్య ద్వారా ఎంతోమంది ఉన్నత చదువులు చదువుకునే వారికి అవకాశాలు కలిగించారని, బీసీలకు 33% రిజర్వేషన్స్ ఘనత తెలుగుదేశం పార్టీ దేననీ అని ఇప్పుడు ఇవేమీ లేకుండా బీసీలను అణగదొక్కి, ఉన్నతమైన పదవులన్నీ రెడ్డి సామాజి వర్గాన్ని కట్టబడుతూ, బీసీలను ఓటు బ్యాంక్ రాజకీయాల కోసం వాడుకుంటున్నారని అనేకమంది బీసీ నాయకులు తమ ప్రసంగంలో తెలిపారు. అనంతరం కొల్లు రవీంద్రనుబీసీ సాధికార కమిటీ రాష్ట్ర కన్వీనర్ మల్ల సురేంద్ర, బీసీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భీమరశెట్టిశ్రీనివాసరావు బీసీ సెల్ ఉపాధ్యక్షులు గుర్రం నూకరాజు ,పూతి కోటేశ్వరరావు, మాధంశెట్టి నీలిబాబు కొల్లు రవీంద్ర ని సత్కరించారు.

## యోగా పోటీల్లో గోల్డ్ మెడల్ సాధించిన పద్మనాభం కస్తూరిబా విద్యార్థిని స్వర్ణలత




**చోడవరం, (విశాఖ సమాచారమ్):** విశాఖపట్నం జిల్లా తోటగురువు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ డిస్టిక్ లెవెల్ శాప్ యోగా లీగ్ 2022-23 పోటీల్లో 12 నుండి 14 సంవత్సరాల ఏజ్ కేటగిరిలో పద్మనాభం కస్తూరిబా విద్యాలయంలో తొమ్మిదవ తరగతి చదువుతున్న విద్యార్థిని స్వర్ణలత అద్భుతమైన యోగాను ప్రదర్శించి ఉమ్మడి విశాఖపట్నం జిల్లా స్థాయిలో ప్రథమ స్థానం పొంది గోల్డ్ మెడల్ ను సాధించింది. గోల్డ్ మెడల్ తో పాటు సర్టిఫికెట్ ను స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ యోగా కోఆర్డినేటర్ శ్రీ ఏ.శంకర్రావు చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ నాగేశ్వరరావు గారి చేతుల మీదుగా బహుకరించారు.

గోల్డ్ మెడల్ సాధించిన విద్యార్థిని స్వర్ణలతని మరియు పద్మనాభం కస్తూరిబా బాలిక విద్యా లయం వ్యాయామ ఉపాధ్యాయురాలు బండారు దేవిను కస్తూరిబా బాలిక విద్యాలయ ప్రిన్సిపల్ మరియు పాఠశాల సిబ్బంది అభినందించారు.

## కార్మిక వర్గాలు ఐక్యతగా పోరాడాలి




**పరవాడ, (విశాఖ సమాచారమ్):** మండల కేంద్రమైన పరవాడలో సీతారామ కళ్యాణ మండపంలో సోమవారం సిఐటియు మహాసభల్లో సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షురాలు బేబీ రాణి మాట్లాడుతూ కార్మిక వర్గం ఐక్యంగా పోరాడి ప్రభుత్వాల నుండి హక్కులు సాధించాలని పిలుపునిచ్చారు. రెండవ రోజు మహాసభలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికులకు బానిసలుగా చట్టాల్లో మార్పులు తీసుకొచ్చి చేస్తున్నారని దీనికి వ్యతిరేకంగా పోరాడాలని పిలుపునిచ్చారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం 44 కార్మిక చట్టాలను మార్పులు చేసి నాలుగు లేబర్ కోడ్స్ మార్చడం దుర్మార్గమని అన్నారు. షెడ్యూల్ పరిశ్రమల్లో కనీస వేతనాలు చట్టం సవరణ చేయాలని ఆమె డిమాండ్ చేశారు ఫార్మా, ఎస్ ఈ జెడ్ లో కనీస వేతనం అమలు చేయాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి జి.కోటిశురావు గని శెట్టి సత్యనారాయణ, అర్. రాము, అర్. శంఖరావు.తదతరలు పాల్గొన్నారు.

## ఘనంగా మినీ పేపర్స్ జర్నలిస్ట్ వనసమారాధన



**చోడవరం, (విశాఖ సమాచారమ్):** చోడవరం మినీ జర్నలిస్ట్ ప్రెస్ క్లబ్ వన సమారాధన కార్యక్రమం ఆదివారం ప్రెస్ క్లబ్ యూనియన్ ప్రెసిడెంట్ విశాఖ సమాచారం నానాజీ ఆధ్వర్యంలో వెంకన్నపాలెం సాయిబాబా గుడి ప్రాంతంలో టేకు తోటలో మినీ పేపర్స్ విలేకరి సభ్యులతో పిక్నిక్ కార్యక్రమం జరిగింది ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్ట్ గంటా గోవిందా అతిథిగా వచ్చి విలేకరుల గురించి నడవడిక వార్త రచన పై సభ్యులకు సూచనలు సలహాలు ఇచ్చి ఉన్నారు మరియు సమాజంలోని పత్రికా విలేకరుల పాత్రలపై సలహాలు అందించి నేడు విలేకరులకు సరియైన ఆర్థిక పరిస్థితుల్లో అనుకూలంగా లేనప్పటికీ విలేఖరి సభ్యులందరూ తమ సేవలు అందిస్తున్నారని మరియు పత్రికా విలేకరులకు సరియైన అండదండలు లేవని ఎప్పటికైనా మంచి రోజులు వస్తాయని పత్రికా విలేకరులు తన పరిధిలో మరవకుండా సేవలో అందించాలని ఆయన ఈ కార్యక్రమంలో సూచనలు ఇచ్చారు ఈ కార్యక్రమంలో ఎడ్ల రామకృష్ణ పెన్ పవర్ ప్రతినిధి ఎం శ్రీనివాస్ మూర్తి మరి గౌతమ్ గంగరాజు సిహెచ్ తిరునాద్ జి శంకరు మొదలగు మీడియా మిత్రులు పాల్గొన్నారు.

## నాగులపల్లి గ్రొయిన్ మరమ్మత్తులు చేపట్టాలి అఖిలపక్ష నేతలు డిమాండ్



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** మండలం లోని మూల పేట గ్రామం శారదనదినీ అనుకోని ఉన్న నాగులపల్లి గ్రోయిన్ మరమ్మత్తులు చేపట్టాలని కోరుతూ సిపిఐ అనకాపల్లి సహాయ కార్యదర్శి కోన లక్ష్మణ్, బి ఎస్ పి అనకాపల్లి జిల్లా ఇంఛార్జ్ సూదికొండ మాణిక్యలరావు, కాంగ్రెస్ పార్టీ అనకాపల్లి మండల అద్యక్షులు కాళ్ళ వెంకట సత్యనారాయణ, రిజర్వేషన్ పరిరక్షణ సమితి రాష్ట్ర నేత వాయిబోయిన శేఖర్ యాదవ్ అనకాపల్లి అర్ డి ఓ, ఇరిగేషన్ శాఖ అధికారుల కు వినతి పత్రాలు సమర్పించారు ఈ సందర్భంగా అఖిల పక్షం నేతలు మాట్లాడుతూ అనకాపల్లి, కశింకోట,మునగపాక మండలాలు రైతులకు సాగునీరు, ప్రజలకు త్రాగునీరు ఉపయోగ పడే నాగులపల్లి గ్రోయిన్ సుమారు అయిదు సంవత్సరాలుగా శిథిలావస్థకు చేరుకొని ఉన్నప్పటికీ అధికారులు పట్టించుకోకపోవడం అత్యంత బాధాకరమని అన్నారు.తక్షణమే అధికారులు స్పందించి వెంటనే మారమ్మతులు చేపట్టాలని రైతులు ప్రజలకు ఇబ్బందులు తొలగించాలని నేతలు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

## ఎటువంటి షరతులు లేకుండా ఆర్ బి కెలు ధాన్యాన్ని కొనుగోలు చేయాలి, సరిపడా సంచులు సరఫరా చేయాలి



**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** జి య్య మ్మ వలస మండలం శిఖ బడిలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కొల్లి గంగు నాయుడు, మండల కార్యదర్శి కోరంగి సీతారాం రైతులు మిల్లింగ్ చేసి ఆరబెట్టిన ధాన్యాన్ని పరిశీలించారు ఈ సందర్భంగా గంగు నాయుడు మాట్లాడుతూ ఆర్ బీ కే లు ద్వారా ధాన్యాన్ని కొనుగోలు చేస్తున్నామని ప్రచారం చేయడం తప్ప క్షేత్రస్థాయిలో సక్రమంగా జరగడం లేదని నూటికి పది శాతం ధాన్యాన్ని కూడా రైతుల నుండి కొనుగోలు చేయలేదని ప్రభుత్వం పెట్టిన విధానంతో రైతులు అనేక ఇబ్బందులు గురవుతున్నారని అన్నారు రైతులకు సరిపడా గోనె సంచులు ఇవ్వలేదని, గోని బస్తాకు మూడు రూపాయల 90 పైసలు ఇస్తామని అధికారులు ప్రకటించారని మార్కెట్లో ఒక బస్తా 16 రూపాయిలు వరకు కొనాల్సి వస్తుందని, అలాగే రవాణా చార్జీలు రైతు అకౌంట్లో వేస్తామని అధికారులు చెబుతున్నారని వెంటనే లారీలు కు, ట్రాక్టర్లకు రైతులు రవాణా చార్జీలు ఇవ్వలేకపోతున్నారని ఈ విధానం వలన ఒక్కొక్కసారి 100 నుండి 150 కిలోమీటర్ల వరకు రైస్ మిల్లు కు ధాన్యం తరలించాల్సి వస్తుందని దీనివలన 100 రూపాయి లు నుండి 150 రూపాయలు వరకు ఒక బస్తా ధాన్యానికి రవాణాచార్జీలు అవుతావని ఇంత పెద్ద మొత్తం భారం రైతు భరించలేరని కాబట్టి రవాణా చార్జీలు వెంటనే ఇవ్వాలని, జంబ్లింగ్ విధానం రద్దుచేసి స్థానికంగా ఉన్న రైస్ మిల్లులకే ధాన్యం పంపించాలని, రైతులందరికీ సరిపడా గో నె సంచులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేకపోతే రైతులందరినీ కదిలించి పెద్ద ఎత్తున ఆందోళన చేయాల్సి వస్తుందని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో శిఖ బడి రైతులు యర్రా సత్యన్నారాయణ, తదితరులు పాల్గొన్నారు

# స్పందన దరఖాస్తులపై సత్వరచర్యలు

**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** స్పందన కార్యక్రమాన్ని సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించారు. స్పందన కార్యక్రమంలో వచ్చిన అర్జీలపై సకాలంలో చర్యలు తీసుకోవాలని జిల్లాకలెక్టరు నిశాంత్ కుమార్ జిల్లా అధికారులను అదేశించారు. ఈ కార్యక్రమంలో సంయుక్త కలెక్టరు ఒ. ఆనంద్, ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి సి.విష్ణు చరణ్, జిల్లా రెవిన్యూ అధికారి జె. వెంకట రావు ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. విభిన్న ప్రతిభావంతులకు కలెక్టరు కార్యాలయం సెల్లారులో గల సమావేశమందిరంలో ప్రత్యేక స్పందనకార్యక్రమం నిర్వహించగా జిల్లా రెవిన్యూ అధికారి జె. వెంకటరావు వారి నుండి అర్జీలను స్వీకరించారు.స్పందన కార్యక్రమం అనంతరం జిల్లా కలెక్టరు నిశాంత్ కుమార్ ప్రభుత్వ పథకాల లక్ష్యాలపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. శాఖల వారీ నివేదికలను సకాలంలో అందించాలని ఆదేశించారు. వాక్సినేషన్, బాలికా గర్భిణిలు, ఆయుష్మాన్ భారత్, జగనన్న స్వచ్ఛసంకల్పం పథకాలు లక్ష్యాలను పూర్తిచేయాలని తెలిపారు. బడిఈడు పిల్లలందరూ తప్పని సరిగా పాఠశాలకు వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. నిర్బంధ వయోవిధ్యను ఖచ్చితంగా అమలు చేయాలని తెలిపారు. ఎక్కడైనా బడిఈడు పిల్లలతో పనిచేయిస్తే వారిపై చైల్డ్ లేబరు చట్టం ప్రకారం కేసులు పెట్టాలన్నారు. విద్యను ప్రోత్సహించుటకు ప్రభుత్వం అమ్మఒడి, మధ్యాహ్న భోజనపథకం, జగనన్న కానుక పథకాలు అమలు చేస్తున్నదని తెలిపారు.




సచివాలయ సిబ్బంది పనితీరుపై జిల్లా అధికారులు పర్యవేక్షణ ఉండాలని జిల్లా కలెక్టరు తెలిపారు. ప్రతి పంచాయతీలో సచివాలయం, సిబ్బందిని నియమించినప్పటికి వారు సరిగా పనిచేయకపోవుట వలన జిల్లా కార్యాలయాలపై పని భారం తగ్గుటలేదని, ప్రజలు ప్రతిపనికి జిల్లా కార్యాలయాలకు వస్తున్నారని, కావున సచివాలయ సిబ్బంది పనితీరును మదింపుచేసి శాఖల వారీగా నివేదికలను అందజేయాలని జిల్లా అధికారులను ఆదేశించారు.

స్పందన కార్యక్రమంలో 106 అర్జీలు, విభిన్న ప్రతిభావంతులు ఏడు అర్జీలు అందజేసారు.

కురుపాం మండలం భద్రాపురం గ్రామానికి రోడ్డు మరియు బ్రిడ్జి లేనందున చాలా ఇబ్బందికి గురవుతున్నామని మాకు పనసభద్ర జంక్షన్ నుండి శలగమానుగూడ వరకు రోడ్ మరియు బ్రిడ్జ్ మంజూరు చేయవలసిందిగా సర్పంచ్ కే.సులోచన మరియు గ్రామస్తులు అర్జీ అందజేశారు.

కురుపాం మండలం అమలాపురం గ్రామం ఊసకొండ పంచాయితీ పరిధిలోగల అమలాపురం గ్రామ ప్రజలమైన మేము 9 కుటుంబాలు 15 సంవత్సరాలుగా నివసిస్తున్నామని, హౌస్ హోల్డ్ లిస్టులో లేనందువలన ప్రభుత్వ పథకాలు పొందలేకపోతున్నామని కావున తొమ్మిని కుటుంబాలను హౌస్ హోల్డు లిస్టులో చేర్పించాలని బి.వెంకటేష్ మరియు ఇతరులు కోరారు.

పార్వతీపురం మండలం తాళ్లబురిడి గ్రామం జమదాల రెవెన్యూ పరిధిలో ఎర్రబంద చెరువు గండి కొట్టినందున దిగు నున్న పొలాలు పాడైపోతున్నాయని కావున చెరువు గట్టు గండి పూడ్చవలసిందిగా బి.నాగభూషణ్ దరఖాస్తు అందజేశారు.

గరుగుబిల్లి మండలం కొంకిడివరం గ్రామ రెవెన్యూలో సర్వేనెంబర్ 1లో 0.50 సెంట్లు భూమిని సాగు చేస్తున్నానని, ఆ భూమికి డి పట్టా ఇప్పించాలని కే.పైడితల్లి వినతిపత్రం సమర్పించారు.

కొమరాడ మండలం దుగ్గి గ్రామం తోటపల్లి ఆర్ అండ్ ఆర్ ప్యాకేజ్ లో ఇంటి స్థలం పట్ట ఇచ్చి ఉన్నారని, కానీ ఇంతవరకు ఇంటి స్థలం ఇవ్వలేదని వి.రామారావు దరఖాస్తు అందజేశారు.

సీతానగరం మండలం చినరాయుపేట గ్రామానికి చెందిన పి.శ్రీరాములు తండ్రి గారి పేరు మీద ఉన్న పట్టాన్ని తన పేరు మీదకు మార్పు చేయవలసిందిగా కోరారు.

పార్వతీపురం రైస్ మిల్లు కళాసీలకు మే నెలలో చేయవలసిన వేతన ఒప్పందాన్ని ఏడు నెలలుగా వాయిదా వేసిన యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని కళాసీల సంఘం అనుబంధ కమిటీ అధ్యక్షులు డి.రమణరావు, కార్యదర్శులు అర్జీ అందజేశారు.

మా స్వర్ణ లక్ష్మి మహిళా సంఘం కు రావలసిన జగనన్న ఋణమాఫీ మూడో విడత డబ్బులు రాలేదని కొమరాడ మండలం కుమ్మరిగుంట గ్రామానికి చెందిన టి.పద్మావతి వినతి పత్రం అందజేశారు.

సీతానగరం మండలం కోట సీతారాంపురం గ్రామానికి చెందిన కె.సాంబమూర్తి నేతన్న నేస్తం డబ్బులు రావడంలేదని దరఖాస్తు అందజేశారు.

జియ్యమ్మవలస మండలం రామినాయుడువలస గ్రామానికి చెందిన బి.లక్ష్మి సదరం సర్టిఫికెట్ మంజూరు చేయాలని కోరారు.

పార్వతిపురం మండలం బంధలుప్పి గ్రామానికి చెందిన కె.పోలిరాజు పెన్షన్ మంజూరు చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా పశుసంవర్ధక అధికారి ఏ. ఈశ్వర రావు, డి.ఆర్.డి.ఏ ప్రాజెక్టు డైరెక్టర్ పి. కిరణ్ కుమార్, జిల్లా పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారి డా.ఎం.వి.జి.కృష్ణా జి, జిల్లా ఆర్.డబ్ల్యు.ఎస్ ఇంజినీరింగ్ అధికారి ఓ. ప్రభాకర రావు, గృహ నిర్మాణ సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ పి.రఘురాం, జిల్లా నీటి యాజమాన్య సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ కె. రామ చంద్ర రావు, గ్రామ, వార్డు సచివాలయాల సమన్వయ అధికారి వి.చిట్టి బాబు, పౌర సరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ ఎం.డి.నాయక్, జిల్లా సరఫరా అధికారి కె.వి.ఎల్.ఎన్ మూర్తి, జిల్లా మహిళా శిశు సంక్షేమ అధికారి జి.వరహాలు, జిల్లా గ్రామ పంచాయతీ అధికారి బలివాడ సత్యనారాయణ, జిల్లా ఔషద నియంత్రణ అధికారి ఏ.లావణ్య, జిల్లా రవాణా అధికారి ఎం.శశి కుమార్, జిల్లా ప్రధాన అగ్ని మాపక అధికారి కె. శ్రీను బాబు, జిల్లా ప్రజా రవాణా అధికారి టి.వి.ఎస్.సుధాకర్, జిల్లా రిజిస్ట్రార్ ఎం.ఎస్. కె. పూర్ణ చంద్, జిల్లా పరిశ్రమల అధికారి పి. సీతారాం తదితరులు పాల్గొన్నారు.

## ఏనుగులు కాకపోయునా కనీసం పందులను తరలించండి



**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** గత ఐదేళ్లుగా పార్వతీపురం ప్రాంతంలోని ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్న ఏనుగులను తరలించే చర్యలు చేపట్టాలని, ఏనుగులను కాకపోయినా కనీసం పందులనైన ప్రజలకు దూరంగా తరలించాలని జనసేన పార్టీ నాయకులు కోరారు. సోమవారం జిల్లా జాయింట్ కలెక్టర్ ఓ.ఆనంద్ ను కలిసి ఏనుగులు, పందులు సమస్యపై ప్రజలు పడుతున్న ఇబ్బందులపై చర్చించారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ నాయకులు వంగల దాలినాయుడు, రాజాన రాంబాబు, నెయ్యిగాపుల సురేష్, సిరిపురపు గౌరీ శంకర్ తదితరులు మాట్లాడుతూ ఏనుగులు పార్వతీపురం, కొమరాడ, జిఎంవలస, గరుగుబిల్లి, సీతానగరం, బలిజిపేట, కురుపాం తదితర మండలాల్లో విచ్చలవిడిగా చంచరిస్తూ ప్రజల ప్రాణాలను తీస్తూ, రైతుల పంటలను, ఆస్తులను ధ్వంసం చేస్తూ భయాందోళనకు గురిచేస్తున్నాయన్నారు. అయినప్పటికీ వాటిని తరలించేందుకు ఎటువంటి చర్యలు చేపట్టకపోవడంతో ప్రజలు ఇంటి నుండి బయటకు వచ్చేందుకు భయపడుతున్నార న్నారు. ఆదివారం రాత్రి కొమరాడ మండలం రావికర్రవలస ,కందివలస గ్రామాలలో దాడులు చేస్తూ రెండు మూగజీవాలను పొట్టన పెట్టుకొని పంటలను ధ్వంసం చేసాయన్నారు. మరి కొంతమంది ప్రాణాలు తీయక ముందే, మరికొన్ని ఆస్తులు ధ్వంసం చేయక ముందే ఏనుగులను తరలించాలన్నారు. ఇదిలా ఉండగా పార్వతీపురం పట్టణంలోని కొత్తవలస, బెలగాం, పట్టణం, జగన్నాధపురం తదితర ప్రాంతాల్లో పందులు స్వైర విహారం చేస్తూ ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నాయన్నారు. వాటిని దూరంగా తరలించే చర్యలు చేపట్టాలని కోరారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ఎలిఫెంట్ జోన్ ఏర్పాటు చేసేందుకు చర్యలు చేపట్టడం జరిగిందని, ప్రభుత్వానికి తెలియజేయడం జరిగిందన్నారు. పందులు తరలింపుకు చర్యలు చేపడతామన్నారు.

## విభిన్న ప్రతిభావంతులకు లాప్ టాప్ ల పంపిణీ



**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** విభిన్న ప్రతిభవంతులకు కలెక్టర్ కార్యాలయం సెల్లార్ లో గల సమావేశం మందిరంలో ప్రత్యేక స్పందన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. స్పందన లో ఏడు అర్జీ లు అందజేశారు. జిల్లా రెవిన్యూ అధికారి జె. వెంకటరావు అర్జీలు స్వీకరించారు. కార్యక్రమం లో సహాయ ఉపకరణాల ఉచిత పంపిణీ కార్యక్రమం లో భాగంగా

సాలూరు కి చెందిన ప్రభుత్వ ఐటిఐ చదువుతున్న మామిడి త్రినాధరావు మరియు హైదరాబాదులో బీకాం చదువుతున్న పాలకొండ మండలం కొండాపురం గ్రామం నకు చెందిన నల్ల బారికి చంద్రశేఖర్ లకు ఒక్కొక్కరికి ముప్పైఅయిదు వేల రూపాయలు విలువ చేసే లాప్ టాప్ లు పంపిణీ చేశారు.


## విభిన్న ప్రతిభావంతుల శిక్షణ సంఘం ఆధ్వర్యంలో ఆటల పోటీలు



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** అనకాపల్లి విభిన్న ప్రతిభావంతుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ప్రపంచ వికలాంగుల దినోత్సవం పురస్కరించుకొని స్థానిక ఎన్టీఆర్ స్టేడియంలో వికలాంగులకు ఆటల పోటీలు ఆదివారం జరిగాయి. ఈ కార్యక్రమానికి ఎస్.డి గ్రూప్స్ అధినేత కాంత్రేగుల.శ్రీరామ్ విభిన్న ప్రతిభావంతుల సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షురాలు నాలం.ఆశకుమారి, విజ్వల్లి చాలెంజర్స్ ఎంప్లాయిస్ అసోసియేషన్ కే వెంకటేశ్వరావు మాస్టర్, జడ్పీ హైస్కూల్ తుమ్మపాల స్కూల్ అసిస్టెంట్ రవితేజ, గుడివాడ.వరలక్ష్మి కోటవురట్ల, అమరపల్లి సిహెచ్.రామన్ రాయ్ , శరగడం.సూర్య ప్రకాష్, తుమ్మపాల ఈశ్వర అప్పారావుల సహకారంతో కార్యక్రమం నిర్వహించినట్లు వీరు యాదవ్ తెలిపారు. ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా ఆటల పోటీలను నిర్వహించ తలపెట్టినప్పటికీ మాండూస్ తుఫాన్ వర్షాలు కారణంగా నెల 11న నిర్వహించలేకపోయాం తిరిగి ఆదివారం నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అనకాపల్లి జిల్లా, వికలాంగులు, వృద్ధులు మరియు హిజ్రాల సంక్షేమ శాఖ ఏ.డి అసిస్టెంట్ డైరెక్టర్ బి.వి.జి జగదీష్ గారి చేతులమీదుగా జెండా ఊపి ఆటల పోటీలను ప్రారంభించారు ఈ ఆటల పోటీలను అంగవైకల్యం, అందులు, బదిరులు, మానసిక వికలాంగుల నాలుగు భాగాలుగా విభజించి వారికి ట్రై సైకిల్ రేస్, బ్యాటరీ ట్రై సైకిల్ రేస్, రన్నింగ్, జావ్లిన్ త్రో, డిస్క్ త్రో, షాట్ పుట్, క్రికెట్, క్యారమ్స్, చెస్, సింగింగ్ పోటీలు నిర్వహించమన్నారు. ఏడి బి.వి.జి జగదీష్ చేతుల మీదుగా బహుమతులు ప్రధానం చేయడమైనది. అనంతరం ఏ.డి బి.వి.జి జగదీష్ మాట్లాడుతూ.. అనకాపల్లిలో సుమారు 400 మందితో అంగవైకల్యం, అందులు, బదిరులు, మానసిక వికలాంగులకు వీరు యాదవ్ ఆటల పోటీలు నిర్వహించడం ఎంతో ఆనందంగా ఉందని. జిల్లా కలెక్టర్ ఆదేశాలు మేరకు ఈ కార్యక్రమానికి రావడం జరిగిందని. ఈ కార్యక్రమంలో సమస్యలను కూడా ప్రస్తావించారని వీటిని కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లి త్వరలోనే అనకాపల్లి జిల్లా వికలాంగుల సంక్షేమ శాఖను ఏర్పాటు చేయడానికి ప్రయత్నిస్తాననిఅన్నారు.ఈ ఆటల పోటీలలో వికలాంగులు ఎంతో ఉత్సాహంతో, ఎంతో ఆనందంగా పాల్గొన్నారు.

ఈ కార్యక్రమానికి అతిధులుగా సిపిఐ నాయకులు రాజాన.దొరబాబు, బీఎస్పీ నాయకులు సూదికొండ.మాణిక్యాలు, ప్రజా రాజకీయ వేదిక కనిశెట్టి.సురేష్ బాబు అడ్వకేట్, ఏఐటియుసి నాయకులు కోన.లక్ష్మణ్, ఏఐవైఎఫ్ నాయకులు వియ్యపు.రాజు డొక్కరి.హరీష్, విభిన్న ప్రతిభవంతు సంక్షేమ సంఘం కార్యదర్శి మొల్లి.చంద్రశేఖర్, కోరుకొండ.నాగరాజు అధిక సంఖ్యలో వికలాంగుల పాల్గొన్నారు.

## కాలపరిమితి దాటిన వాహనాలకు ఈ-వేలం పాట ప్రకటించాలి



విజయనగరం జిల్లా వైద్యారోగ్య శాఖ పరిధిలో కాల పరిమితి దాటిన 21 వాహనాలను "ఈ-" కొనుగోలు పోర్టల్ ద్వారా ఈ-వేలం పాట నిర్వహించేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డా. ఎస్. వి. రమణ కుమారి తేదీ : 19.12.2022 న సోమవారం నాడు జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి కార్యాలయం లో కమిటీ సబ్యులతో సమీక్ష సమావేశం జరిగినది. గుర్తింపు పొందిన వేలం పాట దారులు పాల్గొన వచ్చును అని తెలిపారు.

ఈ సమావేశం లో కె.ఎస్.ఎస్. బాలాజీ - సర్వీసు ఇంజనీర్, డి.సురేష్ - ఏ.టి.ఓ విశాఖపట్నం, బి. అప్పలనాయుడు - డిప్యూటీ చీఫ్ ఇంజనీర్ విశాఖపట్నం, కె. రవి శంకర ప్రసాద్ - మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ (డి.టి.సి/ఆర్.టి.ఎ) విజయనగరం వారు పాల్గొన్నారు.

# ఈ పండ్లు తొక్కలతో తింటే.. తెలుసా..?



బంగాళదుంపు, బీరకాయ, సొరకాయ పొట్టు తీసేసి వంట చేస్తూ ఉంటాం. యాపిల్, ఆరెంజ్, కివి వంటి.. ఎన్నో ఫ్రూట్స్‌కు తొక్క తీసేసి తింటూ ఉంటాం. తొక్క టేస్ట్‌గా ఉండదని, దానిపై కెమికల్స్ ఉంటాయని, త్వరగా అరగదని కొన్ని కూరగాయలు, పండ్ల తొక్కలు తీసేసి.. తీసుకుంటాం. మనం వృథా అంటూ పడేసే ఈ తొక్కలలో ఎన్నో పోషకాలు ఉంటాయని నిపుణులు చెబుతున్నారు. పండ్లతో దొరికే పోషకాలలో.. 25 నుంచి 30 శాతం తొక్కల్లోనే ఉంటాయని నిపుణులు చెబుతున్నారు. కూరగాయలలో ఉండే ఫైబర్‌లో 31 శాతం పొట్టులోనే ఉంటుంది. ఏ పండ్లు, కూరగాయలు తొక్కలతో సహా తీసుకోవాలి?

నారింజ తొనల కంటే.. తొక్కలలో విటమిన్ సీ రెండు రెట్లు ఎక్కువగా ఉంటుంది. విటమిన్ బి6, క్యాల్షియం, పొటా షియం, మెగ్నీషియం, రైబోఫ్లావిన్ వంటి పోషకాలూ పుష్క లంగా ఉంటాయి. నారింజ తొక్క త్వరగా జీర్ణం కాదు. చేదు గానూ ఉంటుంది. వీటిని కోరుకుని సలాడ్లలో వేసుకోవచ్చు. వాటిని ఎండబెట్టుకొని పొడి చేసుకొని వంటకాల్లో ఉపయోగించడం వల్ల పోషకాలు పూర్తిగా శరీరానికి అందుతాయి.

**పుచ్చకాయ..** పుచ్చకాయ లోపలి గుజ్జును తినేసి.. బయట చెక్క పడేస్తూ ఉంటాం. దీని తొక్కలో సిట్రులిన్ అనే అమైనో యాసిడ్ ఉంటుంది. కండరాల నొప్పులు తగ్గటానికీ సహాయపడుతుంది. ఇది రక్తంలోంచి నైట్రోజన్‌ను తొలగించడానికి సహాయపడుతుంది. పుచ్చకాయ గుజ్జులో కన్నా తొక్కలోనే సిట్రులిన్ ఎక్కువగా ఉంటుంది. పుచ్చకాయ తొక్కను కూరగాయల మాదిరిగా వేయించుకొని తినొచ్చు. కావాలంటే పచ్చడీ చేసుకోవచ్చు. ఈ తొక్కతో వడియాలు పెడతారు. పుచ్చకాయ ఉడికించుకొని జామ్ తయారుచేసుకోవచ్చు.

**యాపిల్..** కొంతమంది యాపిల్ తొక్క తీసి తింటూ ఉంటారు. యాపిల్ పొట్టితో తింటే..విటమిన్ కె 332%, విటమిన్ ఎ 142%, విటమిన్ సి 115%, క్యాల్షియం 20%, పొటాషియం 19% ఎక్కువగా ఉంటుంది. ఫైబర్ కూడా అధికంగా లభిస్తుంది. ఇందులో క్వెర్‌సెటిన్ అనే యాంటీఆక్సిడెంట్ కూడా ఉంటుంది. ఇది బ్రెయిన్, లంగ్స్ ఆరోగ్యానికి మేలు చేస్తుంది.

**కీరా దోస..** కీరా దోస ఆరోగ్యానికి మేలు చేస్తుంది. దీన్ని సాధారణంగా తొక్క తీసి తింటు ఉంటారు. దీన్ని పొట్టుతో తింటే.. మరిన్ని పోషకాలు పొందవచ్చని నిపుణులు చెబుతున్నారు. కీరా తొక్కలో.. పొటాషియం, యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఎముకలు బలంగా ఉండటానికి, రక్తం గడ్డలు ఏర్పడకుండా చూడటానికి తోడ్పడే విటమిన్ కె కూడా అధికంగా ఉంటుంది. చర్మ ఆరోగ్యానికి ఉపయోగపడే సిలికా, జీర్ణక్రియను మెరుగుపరిచే ఫైబర్ కీరాదోసె పొట్టులో పుష్కలంగా ఉంటాయి.

**బంగాళాదుంప..** బంగాళాదుంప లోపల కన్నా.. పొట్టులోనే ఎక్కువ పోషకాలు ఉంటాయి. పొట్టు తీసి ఉడికించిన దాని కన్నా పొట్టుతీయకుండా ఉడికించిన బంగాళాదుంపలో విటమిన్ సి 175%, పొటాషియం 115%, ఫోలేట్ 111%, మెగ్నీషియం, ఫాస్పరస్ 110% అధికంగా ఉంటాయి. వీటి తొక్కలో ఫైబర్, యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఫైబర్ కడుపు నిండిన భావన కలిగేలా చేసి ఆకలిని అదుపులో ఉంచుతుంది.. తద్వారా బరువు తగ్గచ్చు.

**మామిడి..** మామిడిపండు మనమంతా చెక్కు తీసి ముక్కలు కోసుకుని తింటాం. కానీ పై చెక్కుతో సహ జ్యూస్ చేయడం వల్ల మరిన్ని పోషకాలూ, పీచుపదార్థం శరీరానికి అందుతాయని చెబుతున్నారు వైద్యులు. ఇందులో ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. విటమిన్ ఇ, సి, యాంటీఆక్సిడెంట్లు, పాలీఫెనాల్స్, కెరొటినాయిడ్లూ అధికంగా ఉంటాయి. ఒమేగా 3, ఒమేగా 6.. రెండు రకాల పాలీఅన్‌సాచ్యురేటెడ్ ప్యాటీ యాసిడ్స్ కూడా ఉంటాయి.

# శీతాకాలం ఈ డైట్ తీసుకుంటే షుగర్ కంట్రోల్‌లో ఉంటుంది..!




ఈ రోజుల్లు డయాబెటిస్ సాధారణ సమస్యగా మారింది. భారతదేశం ఎదుర్కొంటున్న ఛాలెంజ్‌లో డయాబెటిస్ ఒకటి. మన దేశంలో 20 - 70 ఏళ్ల వయసు గల జనాభాలో 8.7% మంది షుగర్ వ్యాధితో బాధపడుతున్నారు. రక్తంలో చక్కెర స్థాయుల హెచ్చుతగ్గుల కారణంగా.. డయాబెటిక్ రోగులకు తీవ్ర ఆరోగ్య సమస్యలు వచ్చే ప్రమాదం ఉంది. డయాబెటిస్‌ను నియంత్రణలో ఉంచుకోకపోతే.. కిడ్నీ, గుండె, ఊపిరితుత్తులు, కంటి సమస్యలు వచ్చే ప్రమాదం ఉంది. షుగర్ పేషెంట్స్.. లైఫ్‌స్టైల్‌లో మార్పులు చేసుకుంటూ, ఆహారం విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలని నిపుణులు చెబుతున్నారు. ముఖ్యంగా శీతాకాలంలో రక్తంలో చక్కర స్థాయిలు పెరిగే అవకాశం ఉందని నిపుణులు చెబుతున్నారు. ముఖ్యంగా ఈ కాలంలో డయాబెటిక్ పేషెంట్స్ ఆహారం విషయంలో మరిన్ని జాగ్రత్తలు తీసుకోవాలని నిపుణులు అంటున్నారు. ఈ సీజన్‌లో కొన్ని ఆహారం పదార్థాలు మన డైట్‌లో చేర్చుకుంటే.. డయాబెటిస్‌ను కంట్రోల్‌లో ఉంచుకోవచ్చని అన్నారు.

**క్యారెట్..** వేరే కూరగాయలతో పోలిస్తే.. క్యారెట్‌లో షుగర్ కంటెంట్ ఎక్కువగా ఉంటుంది. అయినా, కూడా షుగర్ పేషెంట్స్ ఎలాంటి భయం లేకుండా క్యారెట్ తీసుకోవచ్చు. క్యారెట్‌లో ఒక ప్రత్యేక రకం ఫైబర్ ఉంటుంది, ఇది రక్తంలో చక్కెర ప్రవాహాన్ని నియంత్రిస్తుంది. క్యారెట్ జీర్ణక్రియ ప్రక్రియను స్లో చేసి.. రక్తంలో చక్కెర స్థాయి పెరుగుదలను నివారిస్తుంది. క్యారెట్‌లోని ఫైబర్.. ఇన్సులిన్ రెసిస్టెన్స్‌ను బూస్ట్ చేస్తుంది. క్యారెట్‌లో కెరోటినాయిడ్స్ దండిగా ఉంటాయి. డయాబెటిక్ రెటినోపతి నుంచి కెరోటినాయిడ్స్ రక్షిస్తాయని ఓ అధ్యయనం స్పష్టం చేసింది.

**ఉసిరి..** ఉసిరి షుగర్ పేషెంట్స్‌కు మేలు చేస్తుందని పోషకాహార నిపుణురాలు, డైటీషియన్ శిఖా అగర్వాల్ అన్నారు. ఉసరిలో.. క్రోమియం మెండుగా ఉంటుంది. ఇది రక్తంలో చక్కెర స్థాయిని స్థిరీకరిస్తుంది. అదనంగా, ఇందులో విటమిన్ సి పుష్కలంగా ఉంటుంది, ఇది యాంటీఆక్సిడెంట్‌లా పని చేస్తుంది. ఇది రోగనిరోధక శక్తిని మెరుగుపరుస్తుంది. ఈ లక్షణాలు షుగర్ పేషెంట్స్‌కు మేలు చేస్తాయని అంటున్నారు.

**బీట్‌రూట్..** టైప్ 2 డయాబెటిస్ ఉన్నవారు.. బీట్ రూట్ తీసుకుంటే మంచిదని నిపుణులు చెబుతున్నారు. దీనిలో ఫైబర్ పొటాషియం, ఐరన్, మాంగనీస్, ఫైటోకెమికల్స్ వంటి పోషకాలు మెండుగా ఉంటాయి. ఇవి పోషకాలు.. రక్తంలో చక్కెర స్థాయిని తగ్గించడానికి సహాయపడతాయి. శరీరంలో ఇన్సులిన్ స్థాయిలను నియంత్రిస్తుంది.

**ఆరెంజ్..** నారింజతో సహా అన్ని సిట్రస్ పండ్లూ సూపర్ ఫుడ్స్ కేటగిరీలోకి వస్తాయి. వీటిలో విటమిన్ సీ మెండుగా ఉంటుంది. ఇది రక్తంలో చక్కెర స్థాయిలను కంట్రోల్‌లో ఉంచుతాయి, రోగనిరోధక శక్తిని కూడా పెంచుతాయి. డయాబెటిక్ పేషెంట్స్ శీతాకాలం.. ఆరెంజ్‌లు తింటే మంచిది.

**పాలకూర..** శీతాకాలం.. సులభంగా దొరికే ఆకుకూరల్లో పాలకూర ఒకటి. దీనిలో ఐరన్, విటమిన్ ఎ, విటమిన్ సి, కాల్షియం, ఫాస్పరస్, పొటాషియం వంటి పోషకాలు సమృద్ధిగా ఉంటాయి. ఇందులో పిండి పదార్థాలు తక్కువగా ఉంటాయి. ఈ ఆకుకూర షుగర్ పేషెంట్స్‌కు బెస్ట్ ఆప్షన్. పాలకూరలో ఉండే.. పొటాషియం గుండె సమస్యల ముప్పును తగ్గిస్తుంది.

**సిరిధాన్యాలు..** ఇతర తృణధాన్యాలతో పోలిస్తే ఇందులో ఫైబర్ పుష్కలంగా ఉంటుంది, గ్లైసెమిక్ ఇండెక్స్ తక్కువగా ఉంటుంది. ఇది రక్తంలో చక్కెర స్థాయిని నియంత్రిస్తుంది. మీరు మిల్లెట్‌ను ఇష్టపడితే, మీ డైట్‌లో కచ్చితంగా ఇవి చేర్చుకోండి.

**దాల్చిన చెక్క..** టైప్ -2 డయాబెటిస్తో బాధపడుతున్న ప్రజలలో రక్తంలో చక్కెర స్థాయిని నిర్వహించడానికి ఇందులోని ఔషధ గుణాలు తోడ్పడతాయి. దాల్చిన చెక్కలో ఉండే క్రోమియం శరీరంలోని గ్లూకోజ్ స్థాయుల్ని న్యూట్రల్ చేస్తుంది. దాల్చినచెక్కలో యాంటీ డయాబెటిక్ లక్షణాలు పుష్కలంగా ఉంటాయి. దాల్చిన చెక్కలో ఉండే.. పాలీఫెనాల్స్ గ్లూకోజ్ స్థాయులను తగ్గిస్తాయి. దాల్చిన చెక్కలో ఉండే.. యాంటీఆక్సిడెంట్స్ ఆక్సీకరణ ఒత్తిడిని తగ్గించడంలో సహాయపడతాయి.

**మెంతులు..** మెంతులు రక్తంలోని చక్కెర స్థాయులు నియంత్రించడంలో సహాయపడతాయి. షుగర్ పేషెంట్స్ రాత్రిపూట మెంతులను నానబెట్టి తెల్లారి ఖాళీ కడుపుతో నీటితో పాటు తీసుకుంటే మంచిది. మెంతులు జీర్ణక్రియను, పిండి పదార్థాలను గ్రహించుకోవటాన్ని నెమ్మదిచేస్తుంది. ఇలా రక్తంలో గ్లూకోజు నెమ్మదిగా కలిసేలా చేస్తుంది. దీనివల్ల గ్లూకోజ్ కంట్రోల్‌లో ఉంటుంది. మెంతుల్లో 4-హైడ్రాక్సీస్‌ల్యూసిన్ అనే అమైనో ఆల్కనాయిక్ యాసిడ్ ఉంటుంది. ఇది ఇన్సులిన్ ఉత్పత్తిని పెంచుతుంది, కణాలు ఇన్సులిన్‌ను తీసుకునేలా చేస్తుంది. వీటిలో 2-ఆక్సోగ్లుటేట్ ఎలిమెంట్స్ ఉంటాయి. ఇవి ఇన్సులిన్‌ను ప్రేరేపిస్తుంది, దీనివల్ల గ్లూకోజ్ అదుపులో ఉంటుంది.

# గుడ్లు ఇలా తింటే షుగర్ లెవల్స్ పెరుగుతాయట..



ఏదైనా ఎక్కువగా తినడం ఆరోగ్యానికి అస్సలు మంచిది కాదు. గుడ్లు ఈ మాటకి అనర్థం ఏం కాదు. గుడ్లు ఆరోగ్యానికి మంచివే. కానీ, ఎక్కువగా తినడం వల్ల నష్టాలు కూడా ఉంటాయి.

**కొలెస్ట్రాల్ పెరగడం..** గుడ్లు ఎక్కువగా తినడం వల్ల కొలెస్ట్రాల్ లెవల్స్ పెరుగుతాయి. ముఖ్యంగా ఎక్కువగా పచ్చ సొన తినడం వల్ల ఈ సమస్య పెరుగుతుంది. కొలెస్ట్రాల్ పెరగడం వల్ల గుండె సమస్యలు పెరిగే అవకాశం ఉంది. కాబట్టి జాగ్రత్తగా ఉండడం మంచిది. దీంతో పాటు బరువు త్వరగా పెరుగుతారు. కాబట్టి జాగ్రత్త తీసుకోవడం మంచిది.


**జీర్ణ సమస్యలు..** ఎక్కువగా గుడ్లు తినడం వల్ల మీ జీర్ణ వ్యవస్థ అస్తవ్యస్తంగా మారుతుంది. దీని వల్ల కడుపులో మంట, ఇబ్బందిగా ఉంటుంది. కడుపులో గ్యాస్ పెరిగి కడుపు నొప్పి పెరుగుతుంది. ఇలాంటి సమస్యలు ఎదుర్కుంటారు కాబట్టి.. ముందు నుంచి జాగ్రత్తగా ఉండడం మంచిది. అందుకే జీర్ణ సమస్యలు రాకుండా ఉండేందుకు గుడ్లు తినే విషయంలో ఆలోచించాల్సిందే.

**డయాబెటిస్ తినడం..** గుడ్లు తినడం వల్ల బ్లడ్ షుగర్ లెవల్స్ కూడా పెరిగిపోతాయి. దీంతో ఎన్నో సమస్యలకు కారణంగా మారుతుంది. షుగర్ లెవల్స్ పెరగడం డయాబెటిస్ పేషెంట్స్‌కి అస్సలు మంచిది కాదు. షుగర్ సమస్యలు లేని వారు ముందు ముందుగా అలాంటి సమస్యలు ఎదుర్కోకుండా ఉండేందుకు జాగ్రత్తగా ఉండాలి.

ఇక గుడ్లు ఎక్కువగా తినడం వల్ల కొంతమందికి పడదు. దీని వల్ల అలర్జీ పెరిగే అవకాశం ఉంది. దీని వల్ల చర్మంపై మంట, దద్దుర్లు ఇతర సమస్యలతో పాటు ఇతర సమస్యలు కూడా వస్తాయి.

**రోజుకి ఎన్ని గుడ్లు..** రోజుకి 2 గుడ్లు తినడం మంచిది. కొన్ని సార్లు 3 అయినా పర్లేదు. దీని వల్ల శరీరానికి కావాల్సిన ప్రోటీన్ అందుతుంది. అయితే అంతకు మించి తినడం వల్ల ఎన్నో సమస్యలు వస్తాయి. వీటిని కచ్చితంగా గుర్తుపెట్టుకోవాలి. అయితే ఈ గుడ్లు కూడా మీకు ఎలాంటి ఆరోగ్య సమస్యలు లేనప్పుడు మాత్రమే 2 లేదా 3 తీసుకోవాలి. అది కూడా డాక్టర్లని సంప్రదించాకే తినడం చాలా మంచిది.

# మధుమేహ వ్యాధిగ్రస్తులు!



మధుమేహం అంటే ఏమిటి? మధుమేహం అనేది శరీరం ఇన్సులిన్ ఉత్పత్తి చేయలేని పరిస్థితి. ఇది చక్కెర సంశ్లేషణకు బాధ్యత వహించే హార్మోన్‌బీ శరీరం హార్మోన్‌ను ఉపయోగించలేనప్పుడు కూడా ఇది జరగవచ్చు. ఇది రక్తంలో చక్కెర పెరుగుదలకు దారితీస్తుంది. ఇది తీవ్రమైన సమస్యగా అనిపించకపోయినా, మధుమేహం సకాలంలో చికిత్స మరియు నియంత్రణ చేయకపోతే గుండె మరియు మూత్రపిండాల వంటి అంతర్గత

దేశంలో సుమారు 70 మిలియన్ల మంది మధుమేహంతో బాధపడుతున్నారు, భారతదేశం ప్రపంచ మధుమేహ రాజధానిగా పరిగణించబడుతుంది. ఇది ఆరోగ్యకరమైన ఆహారం, వ్యాయామం మరియు ఇతర జీవనశైలి మార్పులను చేయడం ద్వారా నిర్వహించబడే తీవ్రమైన పరిస్థితి.

మధుమేహం మరియు మధుమేహ వ్యాధిగ్రస్తుల నుండి మిమ్మల్ని రక్షించడానికి వారి రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రణలో ఉంచడానికి ఆహారం చాలా ముఖ్యం. సీజన్ మారడంతో, మధుమేహ వ్యాధిగ్రస్తుల కోసం శీతాకాలపు డైట్ ప్లాన్ ఇక్కడ ఉంది. ఇది వారి రక్తంలో చక్కెర స్థాయిలను తనిఖీ చేయడానికి సహాయపడుతుంది.

అవయవాలను దెబ్బతీస్తుంది. మధుమేహ వ్యాధిగ్రస్తులకు కరోనా సోకే ప్రమాదం ఎక్కువగా ఉంటుందని చెబుతున్నారు.

డయాబెటిక్ వింటర్ డైట్ ప్లాన్ అల్పాహారం శీతాకాలంలో మధుమేహ వ్యాధిగ్రస్తులకు ఫైబర్ మరియు ప్రొటీన్లు అధికంగా ఉండే అల్పాహారం సిఫార్సు చేయబడింది. మధుమేహ వ్యాధిగ్రస్తులు అల్పాహారంలో చేర్చుకోవాల్సిన కొన్ని కాలానుగుణ ఆహారాలలో చిలగడదుంపలు, తియ్యని టీ/కాఫీ, ఉడికించిన గుడ్లు మరియు నారింజ మరియు జామపండ్లు ఉన్నాయి.

మధ్యాహ్న భోజనం మధుమేహ వ్యాధిగ్రస్తులు ఫైబర్ అధికంగా ఉండే ఆహారాన్ని తినమని సలహా ఇస్తారు, ఎందుకంటే ఇది వారిని సంతృప్తికరంగా ఉంచడంలో సహాయపడుతుంది మరియు రక్తంలో చక్కెర స్థాయిలలో ఆకస్మిక పెరుగుదలకు దారితీయదు. మధ్యాహ్న భోజనంలో, మధుమేహ వ్యాధిగ్రస్తులు బచ్చలికూర, సౌర్‌క్రాట్ మరియు ఆవాలు, మల్టీగ్రెయిన్ చపాతీలు, క్యారెట్ మరియు ముల్లంగి వంటి పచ్చి కూరగాయలను చేర్చాలి.

మధ్యాహ్న చిరుతిండి మధుమేహ వ్యాధిగ్రస్తులు రోజంతా తరచుగా చిన్న భోజనం తినాలి, వారి ఆహారంలో స్నాక్స్‌ను ముఖ్యమైన భాగంగా చేసుకుంటారు. మీరు మధుమేహ వ్యాధిగ్రస్తులైతే, మీరు మధ్యాహ్న స్నాక్‌గా యాపిల్స్, జామ, గింజలు, క్యాలరీలు అధికంగా ఉండే పండ్లు, క్యారెట్‌లు, దోసకాయలు మరియు ముల్లంగి వంటి పచ్చి కూరగాయలను కూడా తీసుకోవచ్చు.

విందు చికెన్ సూప్, సలాడ్, కొన్ని వేడి పానీయాలు మరియు చాలా ఆకుపచ్చ కూరగాయలను ఆస్వాదించడానికి శీతాకాలం ఉత్తమ సమయం. మల్టీగ్రెయిన్ బ్రెడ్‌తో కూడిన సర్సో కా చక్ శీతాకాలపు అత్యంత ఇష్టమైన మరియు ఆరోగ్యకరమైన ఆహారాలలో ఒకటి.

చిట్కాలు మధుమేహ వ్యాధిగ్రస్తులు ఏ సీజన్‌లోనైనా చక్కెర, పిండి పదార్థాలు మరియు ప్రాసెస్ చేసిన ఆహారాలకు దూరంగా ఉండాలి. మధుమేహం మందులు హైపోగ్లైసీమియాకు కారణమవుతాయి కాబట్టి చక్కెర స్నాక్స్ సులభంగా ఉంచండి. డార్క్ చాక్లెట్ లేదా కాల్చిన గింజలు తక్కువగా తినవచ్చు.

# శీతాకాలంలో ఇది తప్పక తినాల్సిందే..



బ్రోకలీ శీతాకాలంలో మార్కెట్లలో పెద్ద మొత్తంలో దొరుకుతుంది. గ్రీన్ క్యాబేజీ పేరుతో కూడా చాలా మందికి తెలుసు. దీనితో పాటు, వింటర్ సీజన్‌లో బ్రకోలీ తీసుకోవడం కూడా ఆరోగ్యానికి చాలా మేలు చేస్తుంది. ఎందుకంటే బ్రకోలీలో పోషకాలు పుష్కలంగా ఉంటాయి. వింటర్ సీజన్‌లో బ్రొకోలీని తీసుకోవడం వల్ల అనేక ఆరోగ్య సమస్యల నుంచి బయటపడవచ్చు. ఎందుకంటే బ్రకోలీలో ఐరన్, ఫైబర్, పొటాషియం పుష్కలంగా ఉంటాయి. సోడియం, విటమిన్ సి వంటి మూలకాలు కనిపిస్తాయి. ఇవి శీతాకాలంలో అనేక వ్యాధుల నుంచి మిమ్మల్ని రక్షించడంలో సహాయపడతాయి.

**చలికాలంలో బ్రకోలీ తినడం వల్ల కలిగే ఆరు ప్రయోజనాలు..**

1. **బరువు తగ్గేందుకు..** చలికాలంలో బరువు తగ్గాలంటే బ్రోకలీ తీసుకోవాలి. ఎందుకంటే బ్రోకలీలో ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. ఇది బరువును నియంత్రించడంలో సహాయపడుతుంది.
2. **ఎముకలకు మంచిది..** చలికాలంలో బ్రొకోలీ తీసుకోవడం వల్ల ఎముకల ఆరోగ్యానికి ఎంతో మేలు జరుగుతుంది. ఎందుకంటే బ్రోకలీలో కాల్షియం పుష్కలంగా ఉంటుంది. ఇది ఎముకలను దృఢంగా చేస్తుంది. ఎముక సంబంధిత వ్యాధుల ప్రమాదాన్ని తగ్గిస్తుంది.
3. **రోగనిరోధక శక్తి బలంగా..** శీతాకాలంలో రోగనిరోధక శక్తి బలహీనంగా ఉంటుంది. కానీ, మీరు శీతాకాలంలో బ్రకోలీని తీసుకుంటే, అది రోగనిరోధక శక్తిని బలపరుస్తుంది. ఎందుకంటే బ్రకోలీలో విటమిన్ సి పుష్కలంగా ఉంటుంది. ఇది వైరస్, బ్యాక్టీరియా నుంచి మిమ్మల్ని సురక్షితంగా ఉంచడంలో సహాయపడుతుంది.
4. **కాలేయానికి ప్రయోజనకరం..** చలికాలంలో బ్రకోలీ తీసుకోవడం వల్ల కాలేయానికి చాలా మేలు జరుగుతుంది. ఎందుకంటే బ్రకోలీ తీసుకోవడం వల్ల ఫ్యాటీ లివర్ సమస్య తొలగిపోతుంది. అలాగే బ్రోకలీ శరీరంలోని టాక్సిన్స్ ను తొలగించి శరీరాన్ని ఆరోగ్యంగా ఉంచడంలో సహాయపడుతుంది. దీని వల్ల కాలేయం ఆరోగ్యంగా ఉంటుంది. కాలేయ సంబంధిత వ్యాధుల ముప్పు తగ్గుతుంది.
5. **గుండెకు ప్రయోజనకరం..** వింటర్ సీజన్‌లో బ్రకోలీని తీసుకోవడం వల్ల గుండెకు చాలా మేలు జరుగుతుంది. ఎందుకంటే బ్రోకలీలో పొటాషియం, ఫైబర్ పుష్కలంగా ఉన్నాయి. ఇది గుండెను ఆరోగ్యంగా ఉంచడంలో, గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గించడంలో సహాయపడుతుంది.
6. **క్యాన్సర్ వచ్చే ప్రమాదం తక్కువ..** ప్రాణాంతక వ్యాధి క్యాన్సర్ ప్రమాదాన్ని తగ్గించడంలో బ్రోకలీ చాలా ప్రభావవంతంగా ఉంటుంది. ఎందుకంటే బ్రోకలీలో యాంటీ ఆక్సిడెంట్ లక్షణాలు పుష్కలంగా ఉన్నాయి. ఇవి క్యాన్సర్ కణాల పెరుగుదలను నిరోధించడంలో సహాయపడతాయి.

# స్టార్ ఫ్రూట్‌తో ఆ సమస్యలన్నీ మటుమాయమే

స్టార్ ఫ్రూట్ గురించి చాలా మందికి తెలియకపోవచ్చు. స్టార్ ఫ్రూట్ చూడటానికి మంచిగా కనిపించకపోవచ్చు.. కానీ, ఈ పండులో అనేక ప్రయోజనాలు దాగున్నాయి. దక్షిణ-తూర్పు ఆసియాలోని ఉష్ణమండల దేశాలలో కనిపించే స్టార్ ఫ్రూట్ సూపర్ ఫుడ్ అని నిపుణులు పేర్కొంటున్నారు. కారాంబోలా, లేదా ఉష్ణమండల ఆగ్నేయాసియాకు చెందిన చెట్టు జాతికి చెందినది స్టార్ ఫ్రూట్.. దీనిలోని పోషకాలు, విటమిన్లు మనం ఆరోగ్యంగా ఉండటంలో సహాయపడతాయి. ఈ పండును భారతదేశం, మలేషియా, ఫిలిప్పీన్స్ వంటి దేశాల్లో కూడా తింటారు. ఈ స్టార్ ఫ్రూట్లో విటమిన్ ఎ, బి , సి పుష్కలంగా ఉన్నాయి. చర్మ, జుట్టు సమస్యలను దూరం చేయడంలో ఇది సహాయపడుతుంది.

రుచికరమైన స్టార్ ఫ్రూట్ ఆరోగ్యానికి చాలా మేలు నచేస్తుంది. విటమిన్ సి పుష్కలంగా ఉన్న ఈ పండు.. ఫైబర్ కు మంచి మూలంగా పరిగణిస్తారు. ఇది రక్తస్రావ నివారిణి లక్షణాలను కలిగి ఉంది. యాంటీఆక్సిడెంట్లు,



హైపోగ్లైసీమిక్ సమృద్ధిగా ఉంటుంది. అంతే కాకుండా ఇది మన చర్మానికి కూడా చాలా మేలు చేస్తుంది.

**చర్మానికి ప్రయోజనకరం..** ప్రతి ఒక్కరూ తమ చర్మాన్ని అందంగా ఉంచుకోవాలని కోరుకుంటారు. స్టార్ ఫ్రూట్ తీసుకోవడం వల్ల చర్మం మెరిసేలా చేస్తుంది. స్టార్ ఫ్రూట్‌లోని విటమిన్ సి.. యాంటీఆక్సిడెంట్‌గా పనిచేసి చర్మం రంగు మెరిసేలా చేస్తుంది.

**మొటిమలను నయం చేస్తుంది..** చాలామంది చర్మంపై, మొహంపై మొటిమలతో బాధపడుతుంటారు. స్టార్ ఫ్రూట్ చర్మంపైనున్న మొటిమలను నయం చేయడంలో సహాయపడుతుంది.

## 9వ వార్డులో ఉచిత వైద్య శిబిరం



**ఆరిలోవ, (విశాఖ సమాచారమ్):** జీవీఎంసీ 9వ వార్డు సింహాగిరికాలనీ కొండవాల ప్రాంతంలో సోమవారం వైస్సార్సీపీ సీనియర్ నాయకులు ఇజ్జాడ సత్యనారాయణ ఆధ్వర్యంలో మెడికవర్ ఆసుపత్రి సౌజన్యం తో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ వైద్య శిబిరం లో ఉచితంగా 250 మందికి ఈసీజీ, బీపీ, షుగర్ పరీక్షలు జరిపి ఉచితంగా రోగులకు మందులు అందజేశారు. అదే విధంగా 90 మంది కు క్యాన్సర్ పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మెడికవర్ వైద్య నిపుణులు డాక్టర్ ఎస్. కుసుమ, డాక్టర్ చిన్ని కృష్ణ, 9వ వార్డు అధ్యక్షులు నీలపు రామ్మోహన్ రెడ్డి, గ్రామ పెద్దలు నాగేశ్వరరావు ఈశ్వరరావు అప్పలరాజు, అర్. పి గాయత్రి తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 24న కుంచా వారి శ్రీ గౌరీ పరమేశ్వరుల మహోత్సవం



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** అనకాపల్లిలో ప్రసిద్ధి చెందిన శ్రీ కుంచా వారి గౌరీ పరమేశ్వరుల మహోత్సవం ఈనెల 24 న జరుగుతుందని ఉత్సవ కమిటీ చైర్మన్ పాండురంగ సత్యారావు తెలియజేశారు.ఈ సందర్భంగా సోమవారం రాష్ట్ర పరిశ్రమలు శాఖామంత్రి గుడివాడ అమర్నాథ్ ను. ఆయన స్వగృహంలో ఉత్సవ కమిటీ సభ్యులు కలిసి ఆయన చేతుల మీదుగా గౌరీ పరమేశ్వరుల పండగ కరపత్రాన్ని ఆవిష్కరించారు. మహోత్సవానికి వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేయాలని మంత్రి అమర్నాథ్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఉత్సవ కమిటీ సభ్యులు. కోరుకొండ సాంబశివరావు, పాలూరి శ్రీనివాసరావు, అబ్బులు కొమ్ము జి రామకృష్ణ, వానపల్లి ఈశ్వరరావు, బండి జడష్, కుంచా అది బాబు, కుంచా నందు, కుంచా చిట్టిబాబు, కుంచా చిన్ను, దివాకరం, సందీప్, ప్రసాద్, కమిటీ సభ్యులు తదిరులు పాల్గొన్నారు.

## శ్రీ మోదుకొండమ్మ గుడి వద్ద అన్న సమారాధన



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** పట్టణంలో గాంధీభవ జంక్షన్ వద్ద శ్రీ మోదకొండమ్మ అమ్మవారి మహోత్సవ సందర్భంగా సోమవారం ఆలయం వద్ద భారీ అన్న సమారాధన కార్యక్రమం జరిగింది . కార్యక్రమాన్ని ప్రముఖ వ్యాపారవేత్త కోరుకొండ కాశీ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు. పట్టణ వైఎస్ఆర్సిపి కార్యదర్శి కోరుకొండ రాఘవ, మెగ్గ శ్రీను, పాలిమేర భరణి, వైరామకృష్ణ, పాలిమేర ఆనంద్, కోట్ని కొండలరావు, కరణం శ్రీనివాసరావు, కేతిరెడ్డి ప్రసాద్, మహాత్మ శ్రీను, ఆలయ కమిటీ సభ్యులు ప్రజలు పాల్గొన్నారు

## ఘనంగా శ్రీనివాసుని కళ్యాణరాట



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** పట్టణంలోని గవరపాలెం దిబ్బవీధి కొబ్బరి తోటలో జనవరి నాలుగున శ్రీదేవి భూదేవి సమేత శ్రీనివాసుని కళ్యాణ మహోత్సవం అత్యంత ఘనంగా నిర్వహిస్తున్నట్లు శ్రీనివాస కళ్యాణం నిర్వాహకులు తెలిపారు. కళ్యాణ మహోత్సవాన్ని పురస్కరించుకొని ఆదివారం కొబ్బరి తోటలో కళ్యాణరాట అత్యంత ఘనంగా నిర్వహించారు. అర్చకులు వంశీ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో ముత్తైదువులు, పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కళ్యాణ మహోత్సవ నిర్వహకులు మద్దాల కృష్ణారావు, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ పి.వీ జగన్ జగన్మోహన్రావు, ఎల్లపు గోవిందా, ఎల్లపు సత్యనారాయణ, ప్రముఖ శిల్పకళాకారుడు, విల్లూరి పరమేశ్వరరావు, కాండ్రేగుల జయరాం, శ్రీ సీతారామ దేవస్థానం చైర్మన్ దాడి భాస్కరరావు, కోశాధికారి మద్దాల జగదీశ్వరరావు, శ్రీ నాగేంద్ర స్వామి దేవస్థానం చైర్మన్ కాండ్రేగుల పోతురాజు, మద్దాల వంశీ సాయికుమార్ మద్దాల క్రాంతి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## విశాఖ ఉక్కు ప్రైవేటీకరణకు మేము వ్యతిరేకం: శిష్టకరణాల తీర్మానం



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ఉక్కు కర్మాగారంలో పనిచేసే తామంతా ప్రభుత్వం ప్రతిపాదించిన ఉక్కు ప్రేవేటీకరణను వ్యతిరేకిస్తున్నామని కేంద్రం ఈ విషయాన్ని గుర్తించి ప్రతి పాదన వెనక్కు తీసుకోవాలని శిష్టకరణ అసోసియేషన్ డిమాండ్ చేసింది. దువ్వాడ కుంచమాంబ అమ్మవారి ఆలయంలో నిర్వహించిన ఆత్మీయ సమావేశంలో వక్తలు మాట్లాడుతూ ప్రజాభిప్రాయాన్ని ప్రభుత్వాలు గుర్తించి అందుకు అనుగుణంగా నిర్ణయాలు చేయాలనీ కోరారు. సభ్యుల సంక్షేమమే ధ్యేయంగా అగనంపూడి, లంకెలపాలెం శిష్టకరణ సంఘం పనిచేస్తుందని సంస్థ అధ్యక్ష, కార్యదర్శులు మంత్రి త్రినాధ్ రావు , దశమంతరావు కృష్ణా రావు పట్నాయక్ పేర్కొన్నారు. ప్రతియేటా తాము కార్యక్రమాన్ని నిర్వహించి అనేకమందికి ఆర్థికంగా చేయూతనిస్తున్నట్టు తెలిపారు. ఈ సందర్భంగా నిత్యవసరాలు పంపిణీ చేశారు. ఐదేళ్ల క్రితం ప్రారంభమైన తమ సంఘం ద్వారా ప్రతి ఏటా అనేకమంది విద్యార్థులకు ఉపకార వేతనాలు, స్వయం ఉపాధిని ప్రోత్సహించడానికి మహిళలకు కుట్టు మిషన్లు వంటివి పంపిణీ చేస్తున్నామని తెలిపారు. ఇటీవల కో ఆపరేటివ్ స్టోర్స్ లో అత్యధిక మెజారిటీ సాధించిన బలివాడ జగన్నాథరావు, నగేష్ బాబు దంపతులను సత్కరించారు. సంఘ సేవలను ప్రశంసిస్తూ యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షులు సన్ మూర్తి విశాఖ జిల్లా అగనంపూడి బ్రాంచ్ అధ్యక్ష కార్యదర్శులను దుస్సాలువతో సత్కరించి అభినందనలు తెలిపారు. సభికులను ఉద్దేశించి ఆయన ప్రసంగిస్తూ ఇదే పరంపర మిగతా సంఘాలు కూడా కొనసాగించి శిష్టకరణాల్లో ఆర్థికంగా వెనుకబడిన వారికి తగిన చేయూతనివ్వాలని సూచించారు. స్టీల్ ప్లాంట్ ప్రేవేటీకరణను ముక్తకంఠంతో వ్యతిరేకించాలని, ఓబీసీ సాధన విషయంలో అందరు కలిసి పనిచేయాలని కార్యక్రమంలో తీర్మానించారు. సమావేశంలో విశాఖ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ప్రభాకర్ దాస్, హరిబాబు, మహిళా ప్రతినిధి కే పావని, మంత్రి జగన్నాదం, శేఖరమంత్రి సత్యనారాయణ, ఉప కార్యదర్శి గోపి, కోశాధికారి కేవీ సత్యనారాయణ, బలివాడ బుచ్చి బాబు, పట్నాయకుని రాజేశ్వర రావు, గోపాల కృష్ణ, శేఖరమంత్రి శ్రీనివాస్, ప్రతినిధులు మూర్తి, శేఖర మంత్రి నరసింహమూర్తి, రాంబాబు, కుప్పిలి సురేష్ తదితరులు పాల్గొన్నారు, స్టీల్ ప్లాంట్ గాజువాక బ్రాంచీలకు చెందిన అధ్యక్ష కార్యదర్శులు సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని అగనంపూడి బ్రాంచ్ చేస్తున్న సంక్షేమ కార్యక్రమాల పట్ల కమిటీ సభ్యులను అభినందించారు.

## పరివర్తన 2.0 కింద 79 కుటుంబాలకు ఆర్థిక సాయం



**విజయనగరం:** అబ్కారీ శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన పరివర్తన 2.0 కార్యక్రమంలో భాగంగా జీవనోపాధి నిమిత్తం 79 కుటుంబాలకు వివిధ శాఖల ఆధ్వర్యంలో ఆర్థిక సాయం అందింది. ఈ మేరకు వివిధ శాఖల ఆధ్వర్యంలో సమకూర్చిన రూ.43.31 లక్షల విలువ గల చెక్కును పాత అబ్కారీ నేరస్థులకు జిల్లా కలెక్టర్ ఎ. సూర్యకుమారి సోమవారం అందజేశారు. స్థానిక కలెక్టరేట్ ఆడిటోరియంలో సెర్ప్, ఎక్సైజ్, డి.ఆర్.డి.ఎ, సంవర్థక శాఖ ఆధ్వర్యంలో పరివర్తన 2.0 కార్యక్రమం నిర్వహించారు. దీనిలో భాగంగా సారాయి, ఇతర మత్తు పానీయాలు తయారు చేసే వారి సాధారణ జీవితంలోకి రావాలని అవగాహన కల్పించారు. మొత్తం 121 మందిని గుర్తించి వారికి ప్రత్యామ్నాయ జీవనోపాధి చూపుతూ వివిధ శాఖలు రుణ సదుపాయం కల్పించాయి. సంబంధిత చెక్కును అందజేసిన కలెక్టర్ మాట్లాడుతూ రుణ సదుపాయాన్ని సద్వినియోగం చేసుకొని మెరుగైన జీవనోపాధి పొందాలని సూచించారు.

కార్యక్రమంలో సెర్ప్ ఏపీఎం ఆస్మా పర్వీన్, డి.ఎస్.పి. శైలజా రాణి, డి.ఆర్.డి.ఎ. పీడీ కళ్యాణ్ చక్రవర్తి, పశు సంవర్థక జేడి రమణ, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల్లో గెలుపు కోసం ప్రతీ ఒక్క ఎస్సీ మోర్చా నాయకులు శ్రమించాలి



**పాడేరు, (విశాఖ సమాచారమ్):** భారత దేశంలో భారతీయ జనతా ఎస్సి మోర్చా అభివృద్ధి ధ్యేయంగా అన్ని రాష్ట్రంల్లో బలోపేతం చేయాలని 2024 ఎన్నికల్లో అన్ని రాష్ట్రంలో ఉన్న ఎస్సి పార్లమెంట్, అసెంబ్లీలో ఎస్సి స్థానాలు గెలుపు కోసం ప్రతీ ఒక్క ఎస్సి మోర్చా నాయకులు శ్రమించాలని బీజేపీ ఎస్సి మోర్చా జాతీయ అధ్యక్షుడు పార్టీ శృణులకు పిలుపు నిచ్చారు. పార్టీ ఎస్సీ మోర్చా జాతీయ అధ్యక్షులు లాల్ సింగ్ గారు హైదరాబాద్ తెలంగాణ రాష్ట్ర భారతీయ జనతా పార్టీ నాంపల్లి కార్యాలయంలో బీజేపీ ఎస్సి మోర్చా ఆంధ్రప్రదేశ్ శాఖ ను అభినందించారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో బస్తీ సంపర్క్ అభియాన్ కార్యక్రమాన్ని శ్రేణులు విజయవంతంగా నిర్వహించారని ఆయన కేతాబునిచ్చారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో బస్తీ సంపర్క అభియాన్ కార్యక్రమంలో భాగంగా రాష్ట్రంలో బస్తీలలో అత్యధిక సమావేశాలు నిర్వహించిన సందర్భంగా దాన్ని పురస్కరించుకొని అల్లూరి సీతారామరాజు జిల్లా ఎస్సీ మోర్చా జోనల్ ఇంచార్జి అరకు పార్లమెంట్ ఇంచార్జి రవికుమార్ పెనుమాకని జాతీయ అధ్యక్షులు లాల్ సింగ్ మరియు ఎస్సి మోర్చా జాతీయ ప్రధాన కార్యదర్శి శింబు నాథ్ తుండే, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎస్సీ మోర్చా అధ్యక్షులు గుడిసె దేవానంద్ గారు పట్టు శాలువాతో సత్కరించడం జరిగింది. అనంతరం అరకు జిల్లా అధ్యక్షుడు చింతా దుర్గారావు ను ఎస్సీ మోర్చా రాష్ట్ర నాయకులును కూడా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా సభను ఉద్దేశించి అరకు ఎస్సీ మోర్చా జిల్లా ఇంచార్జి అధ్యక్షులు రవికుమార్ పెనుమాక మాట్లాడుతూ బస్తీ సంపర్క్ అభియాన్ కార్యక్రమంలో 245 గ్రామాల్లో బస్తీ సంపర్క ద్వారా ఎస్సి వాడల్లో కేంద్ర ప్రభుత్వం ఎస్సి లకు ఇచ్చే పథకాలు కరపత్రాలు పంపిణీ చేయడం జరిగిందని ఆయన అన్నారు, తనకు వెన్నంటి ఎన్నో వ్యయ ప్రయాసల కోర్చి తనతో నడిచిన ప్రతి ఒక్క కార్యకర్తకు పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు. అదేవిధంగా ఎస్సీ మోర్చా బలోపేతానికి సహకరిస్తూ,బస్తీ సంపర్క్ అభియాన్ కార్యక్రమం విజయవంతం కావడానికి వెనక ఉండి సహాయ సహకారాలు అందించిన నా సోదర సమానులకి ప్రత్యేక ధన్యవాదాలు అని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయిక



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** పట్టణంలోని వుడా పార్క్ (స్మార్ట్ సిటీ) లో ఆదివారం క్రేజీ కిడ్స్ మోరియా కాన్వెంట్ పూర్వపు విద్యార్థుల ఆత్మీయ కలయిక సమావేశం జరిగింది. సమావేశంలో విద్యార్థులు ప్రస్తుత కుటుంబ వివరాలను, క్షేమ సమాచారాలను తెలుసుకున్నారు. తాము చదువుకున్న రోజుల్లో జరిగిన సంఘటనలను సమావేశంలో నెమరు వేసుకుంటూ ఆనంద అనుభూతులను పొందారు. చదువుకున్న రోజుల్లో తమ గురువులు బోధనను ఈ సందర్భంగా గుర్తుతెచ్చుకున్నారు. విద్యను నేర్పిన గురువులకు ఈ సందర్భంగా తమ ధన్యవాదాలు తెలుపుకున్నారు. ప్రతి సంవత్సరం ఇలాగే ఆత్మీయ కలయిక కార్యక్రమాన్ని నిర్వహించుకోవాలని విద్యార్థులు సమావేశంలో ఒక తీర్మానం చేసుకున్నారు. అలాగే పూర్వపు విద్యార్థులకు ఇబ్బందులు ఎదురైనప్పుడు చేదోడు వాదోడుగా ఉండాలని సంకల్పించారు.

## యుద్ధ ప్రాతిపదికన పెండింగ్ దరఖాస్తులు పరిష్కరించండి



**పాడేరు, (విశాఖ సమాచారమ్):** ఓటర్ల నమోదు, తొలగింపులు, చేర్పులు మార్పులకు సంబంధించి ఫారం 7,8,9 పెండింగ్ దరఖాస్తులను యుద్ధ ప్రాతిపదికన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఎఇఆర్ఓ (తహసిల్దార్లు) లను, సబ్ కలెక్టర్లను ఆదేశించారు. పెండింగ్ దరఖాస్తుల పరిష్కారానికి ఈ నెల 22వ తేదీ తుది గడువుగా నిర్దేశించారు. సోమవారం కలెక్టరేట్ నుండి తహసిల్దార్లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్సు లో కలెక్టర్ మాట్లాడుతూ, జనవరి 05 వ తేదీన ఓటర్ల జాబితా తుది ప్రచురణ ఉన్నందున పెండింగ్ ధరఖాస్తులపై వెంటనే చర్యలు తీసుకోవాలని, ప్రతి క్లెయిమ్ తో పాటు సంబంధిత 7,8,9 ఫారం తప్పనిసరిగా ఉండాలని, అదేవిధంగా సంబంధిత విచారణ నివేదిక జతపరచి బౌతికంగా కార్యాలయంలో ఫైల్ సిద్ధంగా ఉంచుకోవాలని సూచించారు. విచారణ నివేదికపై సంబంధిత బిఎల్ఓతో పాటు తహసిల్దార్ సంతకం తప్పనిసరిగా ఉండాలన్నారు. సమయం తక్కువగా ఉన్నందున ఓటర్ల జాబితాకు సబంధించిన పనులకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని ఆదేశించారు. బిఎల్ఓలు సహకరించనట్లు దృష్టికి వస్తే నిభందనల ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు. ఎన్నికల కమిషన్ పాడేరు జిల్లా సందర్శించే అవకాసమున్నందున బిఎల్ఓలు, తహసిల్దార్లు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఇంజినీరింగ్ సహాయకులు సహకరించటం లేదని దుంబ్రిగుడ తహసిల్దార్ కలెక్టర్ దృష్టికి తీసుకు రాగా కలెక్టర్ స్పందిస్తూ, తహసిల్దార్లు సహాయ ఎన్నికల అధికారులైనందున వారికి సహకరించాల్సిందేనని, లేకుంటే చర్యలు తీసుకుంటామని కలెక్టర్ స్పష్టం చేసారు. ఇంకా ఎక్కడైనా విఆర్ఎ లు ఎన్నికల విధులలో ఉంటె వారిని మార్చి ప్రత్యామ్నాయంగా వేరే వారిని నియమించాలని ఆదేశించారు. పోలింగ్ కేంద్రం వారీగా నివేదికలు సిద్ధంగా ఉంచాలని తహసిల్దార్లను కలెక్టర్ ఆదేశించారు. అదేవిధంగా పెండింగ్ దరఖాస్తుల పరిష్కారంలో వెనుకబడి ఉన్న మండలాలపై ప్రత్యేక దృష్టి సారించాలని ఐటిడిఎ ప్రాజెక్ట్ అధికారులను కలెక్టర్ ఆదేశించారు.

ఈ వీడియో కాన్ఫరెన్సు లో జిల్లా నుండి జిల్లా రెవిన్యూ అధికారి బి. దయానిధి, మండలాల నుండి తహసిల్దార్లు వారి సిబ్బంది పాల్గొన్నారు.




# క్షయ రోగులకు అరబిందో ఫార్మా ఫౌండేషన్ భారీ సహాయం




**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** జిల్లాలో క్షయ వ్యాధి నిర్మూలనలో పెద్ద ఎత్తున సహాయం అందించేందుకు ప్రముఖ ఔషధ ఉత్పత్తుల సంస్థ అరబిందో ఫార్మా ఫౌండేషన్ ముందుకొచ్చింది. దేశంలో క్షయవ్యాధి నిర్మూలన కోసం కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రధానమంత్రి టి.బి.ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా జిల్లాలో 400 మంది క్షయ వ్యాధిగ్రస్తులకు ఆరు నెలలపాటు పౌష్టికాహారం అందించేందుకు కార్పొరేట్ సామాజిక బాధ్యత నిధుల నుంచి రూ.16.80 లక్షలను విరాళంగా అందజేసింది. ఈ మేరకు ఆరు నెలలపాటు 400 మంది రోగులకు ఫుడ్ బాస్కెట్లు అందజేసేందుకు జిల్లా లెప్రసీ, ఎయిడ్స్, క్షయ నియంత్రణ విభాగానికి రూ.16.80 లక్షలు చెక్కు రూపంలో అందజేసింది. ఈ మేరకు సంస్థ ఎం.డి. కె.నిత్యానందరెడ్డి తరపున చెక్కును అరబిందో ఫార్మా ఫౌండేషన్ ప్రతినిధులు సోమవారం కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ డా.ఎ. మల్లికార్జున కి అందజేశారు. ఆరు నెలలపాటు ఒక్కో రోగికి పౌష్టికాహారం సరఫరాకోసం రూ.4200 ఖర్చు చేసేందుకు వీలుగా ఈ సహాయం అందిస్తున్నామని సంస్థ ప్రతినిధులు వివరించారు.

**విశాఖపట్నం రాష్ట్రంలో మొదటి స్థానం:**

సెప్టెంబర్ నెలలో ప్రారంభమైన టి.బి.ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమం ద్వారా జిల్లాలో ఉన్న అందరు టి .బి వ్యాధిగ్రస్తులను పలు సంస్థల సహకారంతో దత్తత తీసుకున్నట్లు తెలిపారు . ఈ కార్యక్రమంలో విశాఖపట్నం రాష్ట్రంలో మొదటి స్థానంలో ఉందని సంతోషం వ్యక్తం చేసారు. జిల్లాలో క్షయ వ్యాధి నిర్మూలనలో భాగంగా రోగులకు పౌష్టికాహారం సరఫరాలో పెద్ద ఎత్తున విరాళం అందించిన అరబిందో ఫార్మా ఫౌండేషన్ కు జిల్లా కలెక్టర్ డా.ఎ. మల్లికార్జున అభినందనలు తెలిపారు.

# గడపగడపకు జరుగుతున్న సంక్షేమం ఏ ప్రభుత్వంలో జరగలేదు



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** ప్రభుత్వం అందించలేని అభివృద్ధి పథకాలతో సంక్షేమ పాలన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అందిస్తున్నారని ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడు అన్నారు. మండలంలో దాలివలస గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నకు మంత్రి బూడి ముత్యాల నాయుడు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. గ్రామంలో అభివృద్ధి పథకాల పనితీరును పరిశీలించారు. గ్రామంలో ప్రతి గడపగడపకు తిరుగుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అందిస్తున్న ప్రభుత్వ పథకాలను అందుతున్నది, లేనిది అడిగి స్వయంగా తెలుసుకున్నారు. పథకాలకు అర్హులై అందలేని వారు ఎవరైనా ఉంటే సత్వర పరిష్కారానికి అధికారులను ఆదేశించారు. అదేవిధంగా గ్రామంలో అభివృద్ధికి కోటి రూపాయల పైగా మంజూరు చేయడం జరిగిందన్నారు. జల్ జీవన్ మిషన్ క్రింద 500 కలెక్షన్లకు గాను 52 లక్షలు మంజూరయ్యాయని ఇప్పటివరకు 350 కనెక్షన్లు వేయడం జరిగిందని మంత్రి బూడి తెలిపారు. అలాగే మరో 50 లక్షల రూపయలతో సీసీ రోడ్లు డ్రైనేజీలు విద్యుత్ స్తంభాలు వైర్లకు మంజూరు చేయడం జరిగిందని పంచాయతీరాజ్ శాఖ మంత్రి బూడి తెలిపారు. ఈ సందర్భంగా దేశంలో ఏ రాష్ట్రంలో లేని అభివృద్ధి ఒక్క ఆంధ్ర ప్రదేశ్ లోనే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సారథ్యంలో జరుగుతుందని మంత్రి తెలిపారు. మరింత అభివృద్ధి కొరకు వైసీపీ శ్రేణులు పాటుపడి మరొకసారి ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డి కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, ఎంపీటీసీలు, సర్పంచులు పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# "వండర్ బుక్ ఆఫ్ రికార్డ్" జివిఎంసి సొంతం





**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** రేంజర్ ఫోర్స్ అనే స్వచ్ఛంద సంస్థ సింగల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధంపై స్కూల్ విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించినందుకు జివిఎంసి కి "వండర్ బుక్ ఆఫ్ రికార్డ్స్" దక్కిందని నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి, జివిఎంసి కమిషనర్ పి రాజాబాబు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారిరువురూ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నిషేధిత ప్లాస్టిక్ నిర్మూలనకు మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ విశేష కృషి చేస్తుందని, అందులో భాగంగా దాదాపు రెండు లక్షల పైనే జివిఎంసి కి చెందిన ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల విద్యార్థులు ప్రతిజ్ఞ చేయడంతో పాటు, వారి తల్లిదండ్రులకు విద్యార్థులచే అవగాహన కల్పించి వారిచే నిషేధిత ప్లాస్టిక్ వాడకంపై జరిగే అనర్థాలను వివరించి ప్రత్యామ్నాయ వస్తువులు, పర్యావరణహితమైన వస్తువులు వాడే విధంగా అవగాహన కల్పించారని ఈ సందర్భంగా తెలిపారు. "వండర్ బుక్ ఆఫ్ రికార్డ్స్" ను జివిఎంసి కి అందించారని మేయర్ తెలిపారు. పాఠశాలల విద్యార్థి విద్యార్థినులందరికి అభినందనలు తెలిపారు.

# నవరత్నాలు పేదలందరికీ ఇళ్లు పథకంలో భాగంగా అన్ని సౌకర్యాలు సమకూర్చడం జరిగింది : కలెక్టర్

**కాకినాడ, (విశాఖ సమాచారమ్):** కాకినాడ గ్రామీణ నియోజకవర్గానికి సంబంధించి నవరత్నాలు- పేదలందరికీ ఇళ్లు పథకంలో భాగంగా నేమాం గ్రామంలో సిద్ధం చేసిన నేమాం లేఅవుట్-4ను గృహలు నిర్మించుకునేందుకు వీలుగా అన్ని సౌకర్యాలు సమకూర్చడం జరిగిందని జిల్లా కలెక్టర్ డా. కృతికా శుక్లా తెలిపారు. సోమవారం కాకినాడ గ్రామీణ నియోజకవర్గం, నేమాం గ్రామంలో లేఅవుట్-4లో నిర్వహించిన సామూహిక గృహ శంకుస్థాపన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా.. శాసనసభ్యులు కురసాల కన్నబాబు ఇతర ప్రజాప్రతినిధులతో కలిసి హాజరయ్యారు. లేఅవుట్‌లో గృహాలు మంజూరైన వలసపాకల గ్రామానికి చెందిన విసప్రగడ సీతామహాలక్ష్మి, కొట్టు శేషారత్నం గృహాలకు ఈ సందర్భంగా కలెక్టరు, ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. అనంతరం లేఅవుట్‌లో కలెక్టర్, ఎమ్మెల్యే ఇతర ప్రజాప్రతినిధులు మెక్కను నాటారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నవరత్నాలు-పేదలందరికీ ఇళ్లు పథకం కింద ఇళ్లు నిర్మించుకునేందుకు ప్రభుత్వం అన్ని సదుపాయాలు సమకూరుస్తోందన్నారు. నేమాం లేఅవుట్-4కు సంబంధించి 1,184 మంది లబ్ధిదారులకు గృహాలు మంజూరు చేయడం జరిగిందన్నారు. గృహాలు నిర్మించుకునేందుకు వీలుగా లేఅవుట్‌ను లెవెలింగ్ చేసి స్టోన్ ప్లాంటేషన్ చేపట్టడం జరిగిందన్నారు. అదేవిధంగా బ్రిడ్జిలు, కల్వర్టు నిర్మాణ పనులు నిమిత్తం ప్రభుత్వం రూ.1.30 కోట్లు వెచ్చించినట్లు కలెక్టరు తెలిపారు. ఇల్లు నిర్మించుకునే లబ్ధిదారులకు రూ. 1.80 లక్షలతో పాటు ఇసుక ఉచితంగా లభిస్తోందని.. సిమెంట్, స్టీల్ తదితరాలు రాయితీపై అందుబాటులో ఉన్నట్లు వివరించారు. వీటితోపాటు స్వయం సహాయక సంఘాల్లో ఉన్న మహిళలకు మరో రూ. 30 వేలు రుణం కింద ప్రభుత్వం అందిస్తోందన్నారు. అదేవిధంగా గృహాలకు అవసరమైన ఎలక్ట్రిసిటీ, తాగునీరు, రోడ్లు, డ్రెయిన్ల పనులు చేపట్సడం జరుగుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తున్న ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకుని నేటి నుంచి గృహ నిర్మాణాలు ప్రారంభించాలన్నారు. రానున్న నాలుగు నెలల్లో గృహ నిర్మాణాలు పూర్తిచేసుకుని గృహప్రవేశాలు చేసే విధంగా కృషిచేయాలని కలెక్టరు లబ్ధిదారులకు సూచించారు.

కాకినాడ గ్రామీణ నియోజకవర్గం శాసనసభ్యులు కురసాల కన్నబాబు మాట్లాడుతూ ఎంతోమంది పేద ప్రజల సొంతింటి కలను నెరవేరుస్తున్న ఘనత గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి దక్కుతుందన్నారు. అర్హత ఉన్న ప్రతి పేదవాడికి గృహం ఉండాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన నవరత్నాలు పేదలందరికి ఇళ్లు పథకం కింద కాకినాడ గ్రామీణ నియోజకవర్గంలో సుమారు 32 వేల మంది లబ్ధిదారులకు ఇంటి పట్టాలు పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఈ నేమాం లేఔట్ -4కు సంబంధించి సుమారు 125 ఎకరాల విస్తీర్ణంలో 5,295 ప్లాట్లు ఉన్నట్లు తెలిపారు. ప్రజలు తమ జీవన విధానానికి అనువుగా అన్ని మౌలిక సదుపాయాలు కల్పించడం జరుగుతుందన్నారు. గౌరవ



ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ఎంతో చిత్త శుద్ధితో ఆడపడుచులకు తమ సొంతింటి కలను నెరవేర్చాలనే ఉద్దేశంతో రాష్ట్రవ్యాప్తంగా ఊర్లకు ఊళ్లే నిర్మిస్తున్నట్లు ఎమ్మెల్యే కన్నబాబు తెలిపారు. ఎంతో విలువైన భూమిని తమ పిల్లలకు, భవిష్యత్తు తరాలకు ఒక ఆస్తిగా ఉండే విధంగా మహిళల పేరుమీదుగా ఇంటి పట్టాలను ప్రదానం చేయడం జరిగిందన్నారు. 2023, జనవరిలో రాష్ట్ర ప్రభుత్వం ఆసరా ద్వారా రాష్ట్రవ్యాప్తంగా సుమారుగా రూ. 6.500 కోట్లు సొమ్ము మహిళల ఖాతాల్లో జమచేయనుందని, ఆసరా ద్వారా పొందిన లబ్ధిని సద్వినియోగం చేసుకునేలా గృహాలు నిర్మించుకునేందుకు వినియోగించుకోవాలని ఎమ్మెల్యే కన్నబాబు లబ్ధిదారులకు సూచించారు. కార్యక్రమంలో హౌసింగ్ పీడీ బి.సుధాకర్ పట్నాయక్, డీఎల్‌డీవో పి.నారాయణమూర్తి, నేమాం సర్పంచ్ ఆర్.చిన్న, కాకినాడ రూరల్ మండలం తహసీల్దార్ వి.మురార్జీ, ఇతర ప్రజాప్రతినిధులు, హౌసింగ్ ఇంజనీర్లు తదితరులు పాల్గొన్నారు.

# నియమిత సమయంలో జవాబివ్వాలి



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన స్పందన కార్యక్రమంలో సోమవారం జాయింట్ కలెక్టర్ కల్పనా కుమారి ప్రజల నుండి 179దరఖాస్తులు ఫిర్యాదులు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ స్పందనలో వచ్చిన అర్జీలకు నియమిత సమయంలో గా సమాధానమివ్వాలని అధికారులను ఆదేశించారు. జిల్లా రెవెన్యూ అధికారి పి. వెంకటరమణ, స్త్రీ శిశు సంక్షేమ శాఖ అధికారి సీతా మహాలక్ష్మి అర్జీలను స్వీకరించారు. డిఆర్‌ఓ వికలాంగుల వద్దకు వచ్చి దరఖాస్తులు స్వీకరించారు.

# ఏపి ఏఎన్ఎం, హెచ్ వి ,పి హెచ్ ఎన్,ఓ అసోసియేషన్ నూతన కార్యవర్గం




**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** ఏపీ, ఏఎన్ఎం, హెచ్ వి, పి. హెచ్ ఎన్ ఓ అసోసియేషన్ అనకాపల్లి జిల్లా నూతన కార్యవర్గం ఎన్నిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం వెంకటలక్ష్మి ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించారు. స్థానిక గాంధీనగర్ సత్య టవర్స్ ప్రాంగణంలో జరిగిన ఈ ఎన్నికల్లో జిల్లా అధ్యక్షురాలుగా వివిఎస్ఎం లక్ష్మి (మునగపాక పీహెచ్ సి), కార్యదర్శిగా ఎస్ అమ్మాజి, కోశాధికారిగా మాణిక్యాంబ, ఆర్గనైజింగ్ సెక్రటరీ గా డి అమ్మాజీ సంఘ ఉపాధ్యక్షురాల్లుగా సిహెచ్ జయమ్మ, కే రమణమ్మ,జి. సత్యవతి, ఏ ప్రేమ కుమారి, ఎస్ కే ఏ యు బేగం,కే. ఈశ్వరి, సహాయ కార్యదర్శులుగా జే. భారతి, వై పద్మ, జే సత్యవతి, ఏవి నాగరత్నం, టీవీ రాజేశ్వరి, వై సూర్య కుమారి, పి. శివమ్మ ఎన్నికయ్యారు. నూతన కార్యవర్గ గౌరవాధ్యక్షురాలిగా పి సీతమ్మను ఎన్నుకున్నారు. నూతన కార్యవర్గ సభ్యులను అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం వెంకటలక్ష్మి ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఏఎన్ఎంలు, హెచ్.పీలు, పీహెచ్ ఎన్, సిహెచ్ వోలు ఎదుర్కొంటున్న పలు సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించే దిశగా కృషి చేస్తామని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ అసోసియేషన్ బలోపేతానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు నూతనంగా ఎన్నికైన జిల్లా కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంకటలక్ష్మి, రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి జేయల్ నర్సమ్మ, సీతారామరాజు జిల్లా అధ్యక్షురాలు పి. చెల్లయమ్మ లను నూతన కమిటీ సాలువాల తో సత్కరించారు. నూతన జిల్లా కార్యవర్గ అధ్యక్షురాలు. వివిఎస్ఎమ్ లక్ష్మి మాట్లాడుతూ సంఘ పటిష్టతకు మా కమిటీ సహాయ సహకారాలతో కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో జే. సన్యాసమ్మ, ఎస్ రాజ్యలక్ష్మి, ఏ సూర్యుడమ్మ, ఓ వేణు, జి గ్రేస్ కుమారి, ఏ విజయ, జి గౌరీ, తులసి, సువర్ణ అరుణకుమారి తదితరులు కమిటీ మెంబర్లుగా ఎన్నుకోబడ్డారు.

# ఏ ఒక్క రైతన్నకు ఇబ్బంది లేకుండా ధాన్యం కొనుగోలు చేసి మిల్లులకు తరలించేందుకు కృషి



**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** సీతానగరం మండలం, నిడగల్లు గ్రామంలో రైతు భరోసా కేంద్రం ద్వారా రైతులు వద్ద నుంచి ధాన్యం నేరుగా కళ్లాల వద్దనే సేకరించి మిల్లులకు తరలించేందుకు సిద్ధంగా ఉన్న ధాన్యం బస్తాలను వ్యవసాయ శాఖ అధికారులు, ప్రజా ప్రతినిధులుతో కలిసి సోమవారం నాడు ఎమ్మెల్యే అలజంగి జోగారావు పరిశీలించి అక్కడ ఉన్న పరిస్థితులను అడిగి తెలుసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి రైతు వద్ద నుంచి సకాలంలో ధాన్యం కొనుగోలు చేసి సత్వరమే మిల్లులకు పంపించే విధంగా సంబంధిత వ్యవసాయ అధికారులు, రైతు భరోసా కేంద్రం సహాయకులు, వాలంటీర్లు సహాయంతో చర్యలు తీసుకోవడం జరుగుతుంది అని అలానే వారికి అవసరమైన సహాయ సహకారాలు స్థానిక ప్రజా ప్రతినిధులు సహితం అందించి అందరూ కలిసి సమన్వయంతో పని చేసి ఈ ప్రక్రియ సాఫీగా సాగేలా చూడటం జరుగుతుంది అని తెలిపారు. మన మండలంలో పరిధిలో ఈ రెండు రోజుల వ్యవధిలోనే ఏకంగా 37 లారీలు ద్వారా 8,000 మెట్రిక్ టన్నులు ధాన్యమును మిల్లులకు తరలించడం జరిగింది అని ఎమ్మెల్యే తెలిపారు. ఏ ఒక్క రైతు కూడా ధాన్యం అమ్మకం విసయంలో ఇటువంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని వారికి అవసరం అయిన గన్ని బ్యాగ్స్, అలాగే ధాన్యం తరలించేందుకు లారీలను సహితం సంబంధిత ఉన్న అధికారులతో మాట్లాడి వెంట వెంటనే ఏర్పాటు చేయడం జరుగుతుంది అని తెలిపారు. ఈ సందర్భనలో ఎమ్మెల్యే గారితో పాటు ఉమ్మడి జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ వాకాడ నాగేశ్వరరావు, వ్యవసాయ శాఖ అధికారి ఎస్ అవినాష్, స్థానిక సర్పంచ్, ప్రజా ప్రతినిధులు, నాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## బాలింత అయి వుండి కూడా బాధ్యతను మరిచిపోని మహిళా ఎమ్మెల్యే

### పసిబిడ్డతో అసెంబ్లీ సమావేశాలకు హాజరు

**నాగ్‌పూర్:** ఓ మహిళా ఎమ్మెల్యే నెలల వయసున్న తన పసిబిడ్డను తీసుకుని అసెంబ్లీ సమావేశాలకు హాజరయ్యారు. బాలింత అయి వుండి కూడా బాధ్యతను మరిచిపోకుండా అసెంబ్లీకి వచ్చిన ఆ మహిళా ఎమ్మెల్యేపై సాటి ఎమ్మెల్యేలు అభినందనల వర్షం కురిపించారు. ఇవాళ మహారాష్ట్ర అసెంబ్లీలో ఈ ఘటన చోటుచేసుకుంది.నాగ్‌పూర్‌కు చెందిన మహిళా ఎమ్మెల్యే సరోజ్ బాబూలాల్ అహిరే నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ (ఎన్‌సీపీ) నాయకురాలు. గత సెప్టెంబర్ 30న ఆమె ఒక ఆడబిడ్డకు జన్మనిచ్చారు. ఈ క్రమంలో మహారాష్ట్ర అసెంబ్లీ శీతాకాల సమావేశాలు ప్రారంభమయ్యాయి. దాంతో ఆమె మూడు నెలలు కూడా నిండని పసిబిడ్డను తీసుకుని అసెంబ్లీకి వచ్చారు.కరోనా మహమ్మారి కారణంగా గత రెండున్నర సంవత్సరాలుగా మహారాష్ట్ర అసెంబ్లీ సమావేశాలు జరగలేదని, అందుకే ఇప్పుడు బాలింతను అయినా సమావేశాలకు హాజరుకావాల్సి వచ్చిందని సరోజ్ అహిరే చెప్పారు. ఎమ్మెల్యేగా గెలిచినప్పటి నుంచి అసెంబ్లీకి హాజరుకాకుండా ఉంటే ప్రజలకు తాను ఏం సమాధానం చెప్పగలనని, అందుకే కష్టమే అయినా వీలు చేసుకుని సమావేశాలకు వచ్చానని ఆమె చెప్పారు.

# రోడ్డు ప్రమాదంలో మరణించిన కానిస్టేబుల్ కుటుంబానికి యాక్సిడెంట్ ఇన్సూరెన్స్ చెక్కును అందించిన జిల్లా ఎస్పీ



**కాకినాడ, (విశాఖ సమాచారమ్):** విధి నిర్వహణలో ఉండగా, రోడ్డు ప్రమాదంలో అశువులు బాసిన కాకినాడ జిల్లా పోలీస్ కానిస్టేబుల్ No. 4397 కీ.శే.ఎం. సతీష్ కుమార్ సతీమణికి రు.21,15,000- రూపాయలు గ్రూప్ పర్సనల్ యాక్సిడెంట్ ఇన్సూరెన్స్ చెక్కును అందజేసిన జిల్లా ఎస్పీ శ్రీ ఎం. రవీంద్రనాథ్ బాబు.

పోలీసు కానిస్టేబుల్ కీ.శే. యం. సతీష్ కుమార్, కాకినాడ జిల్లా ANS పార్టీ నందు పనిచేయుచూ 16.05.2022 వ తేదీన రంగంపేట గ్రామము నందు జరిగిన రోడ్డు ప్రమాదంలో అశువులు బాసిన కారణంగా వారి కుటుంబ సభ్యులకు గ్రూపు పర్సనల్ యాక్సిడెంటు ఇన్సూరెన్స్ చెందిన రు.21,15,000/- రూపాయలు చెక్కును శ్రీ ఎస్పీ గారు ఈ రోజున కీ.శే. M.సతీష్ కుమార్ సతీమణి M. అనసూయకి అందజేసి, వారికి ప్రభుత్వ పరంగా అందజేయవలసిన అన్ని సదుపాయాలు అందేలా కృషి చేస్తామని, ఏ విధమైన సహాయం కావలసి ఉన్న పోలీస్ అధికారులుగా తెలియచేస్తే సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని భరోసా ఇచ్చినారు.

చెక్కు అందుకొన్న దివంగత పోలీసు కానిస్టేబుల్ కుటుంబ సభ్యులు జిల్లా ఎస్.పి. గారికి కృతజ్ఞతలు తెలియజేసారు.

ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్.పి. గారితో పాటు అడిషనల్ ఎస్.పి. (అడ్మిన్) శ్రీ పి. శ్రీనివాస్, SB DSP M. అంబికా ప్రసాద్, ఆఫీసు సూపరింటెండెంట్ శ్రీ అనిల్ జాన్సన్ తదితరులు పాల్గొన్నారు.

VISAKHA SAMACHARAM Telugu Daily. Edited, Printed, Published & Owned by : S.Veerabhadra Rao , Printed at Suryodaya Publications, VisakhaSamacharam Press Door No. 9-3-16,Pitapuram Colony, Visakhapatnam-3. Editorial Office : 9393949345,
Hyderabad : Cell : 9030841841, Kakinada : Cell: 7013118088, Simhachalam : Cell: 96526 99699, Paravaada : Cell: 77804 33919, Aarilova : Cell: 97050 51389,
Cheedikaada : Cell: 97686 33999.